ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 25, ఏప్రిల్ 2023 | 16 పేజీలు


## సిబ్బంది బయోమెట్రిక్ హాజరులో ఇన్, అవుట్ తప్పనిసరిగా వేయాలి



కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

16లో...



- బీఆర్ఎస్‌కు ఉన్న ఒక్క సీటునూ ఓడించాలి
- ఖమ్మంలో 10 సీట్లిస్తే తెలంగాణలో 90 సీట్లు తెస్తాం
- గెలిపించే బాధ్యతను ప్రతి కార్యకర్తా తీసుకోవాలి
- కాంగ్రెస్ శ్రేణులకు రేవంత్‌రెడ్డి పిలుపు
- ఖమ్మంలో భారీగా కదంతొక్కిన కాంగ్రెస్ శ్రేణులు
- నిరుద్యోగ నిరసన ర్యాలీ సక్సెస్‌తో నేతల్లో నయా జోష్

# పదికి పది సీట్లు.. ఇచ్చే బాధ్యత మీది

## ప్రభుత్వాన్ని తెచ్చే బాధ్యత మాది

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రాష్ట్రంలో వందకు 90 సీట్లు తెచ్చే బాధ్యత తాము తీసుకుంటామని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. నిరుద్యోగ నిరసన ర్యాలీలో భాగంగా సోమవారం రాత్రి జరిగిన ర్యాలీ, బహిరంగ సభల్లో రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ పిలుపనందుకుకొని భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులతో ర్యాలీ విజయవంతం కావడంతో ఆ పార్టీ నేతల్లో నయా జోష్ కనిపించింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం వద్ద జరిగిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌కు ఉన్న ఒక్క సీటును కూడా ఓడించాలని పిలుపునిచ్చారు. పదికి పది సీట్లు ఇస్తారా అంటూ ఆయన పదే పదే పార్టీ శ్రేణుల నుండి ఇస్తామని మాట తీసుకున్నారు.



2 లో..




# ఎవరెన్ని ట్రిక్కులు చేసినా.. మనదే హ్యాట్రిక్

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

కల్లూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ఎవరెన్ని ట్రిక్కులు చేసినా, హ్యాట్రిక్ కొట్టేది మనమే అని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన జరిగిన టీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి తన్నీరు హరీష్‌రావు మాట్లాడుతూ మరో నాలుగు నెలల్లో సీతారామ ప్రాజెక్టు పనులను పూర్తి చేసి పాలేరు నుంచి సత్తుపల్లి వరకు 10 లక్షల ఎకరాల వరకు నీరందిస్తామని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన అన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు విలువ పెంచారు కాబట్టి, భూముల విలువ పెరిగిందన్నారు.



2 లో..



16లో...

## పోడు భూములకు హక్కులు పత్రాలు ఇవ్వండి

-50 ఏళ్ళుగా నివాసం ఉంటున్న ఆదివాసీలకు కులధృవీకరణ పత్రాలు మంజూరు చేయండి

-రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వలన తీవ్రంగా నష్టపోతున్న ఆదివాసీలు

-అదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు

## జీసీసీ ద్వారా సేకరించే అటవీ ఫలాలకు దళారుల ప్రమేయం లేకుండా చూడాలి

-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు



16లో...

# 10 సీట్లిచ్చే బాధ్యత మీది



(మొదటి పేజీ తరువాయి..)

ఇంటికో ఉద్యోగం పేరుతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వలేదని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి విమర్శించారు. నూతన ఉద్యోగాల కల్పన మాట ఎలా ఉన్నా.. ఉన్న ఉద్యోగాలు కూడా పీకిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని దుయ్యబట్టారు.

12వందల మంది ఆత్మబలిదానంతో వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో 2014 లోనే లక్ష 7 వేల మందికి ఇస్తామన్న ఉద్యోగాలు ఏమైయ్యాయని ప్రశ్నించారు. ఇటీవల లెక్కల ప్రకారం రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉండగా కాంగ్రెస్‌పార్టీ ఒత్తిడితో 80 వేల మందికి ఉద్యోగాలు ఇస్తానని రాష్ట్ర శాసనసభ సాక్షిగా చెప్పిన కేసీఆర్ ఇంటికో ఉద్యోగం కాదు. ఊరికొక్కటైన ఉద్యోగం ఇచ్చారా అని ప్రశ్నించారు. 1969లో ఖమ్మంలో ఉద్యోగాల కోసంప్రారంభమైన తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష తొలి ఉద్యోమం 2014లో సాకారమైందని అన్నారు. ఇక్కడ రాజేసిన నిప్పే రాష్ట్ర ఏర్పాటుకు కారణమైందని అందుకు ఖమ్మం జిల్లా ప్రజలను అభినందిస్తున్నానన్నారు. నిరుద్యోగ సమస్యపై చేపట్టిన నిరసన ర్యాలీ ఇంత పెద్ద మొత్తంలో జయప్రదం చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ, రేణుకా చౌదరికి, భట్టి విక్రమార్కకు ధన్యవాదలు తెలిపారు. ఇదే విషయాన్ని డిల్లీలో సోనియాకు, ప్రియాంకాలకు చెపుతానని అన్నారు. పేపర్ లీకులను గురించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా సమాచారం ఇచ్చిన వారిని పిలిచి విచారించడాన్ని రేవంత్ తప్పు పట్టారు. టీఎస్ పీఎస్ ప్రశ్నాపత్రాల లీకు వల్ల 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలు అందకారం అయ్యాయని ప్రభుత్వ చర్యలను దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ



అధికారంలోకి వచ్చిన తర్వాత ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తుందని, నిరుద్యోగులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం ప్రశ్నించే వారిపై కేసులు పెడుతుందని తనపై ఇప్పటికే 130 కేసులు పెట్టిందని, ఇక్కడ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తలపై కేసులు పెట్టించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ సారి ఎన్నికల్లో ఆయన్ను ఇంటికి పంపిస్తారా అంటూ సభికులను ప్రశ్నించారు. ముందు ఇల్లందు క్రాస్ రోడ్డు నుంచి మయూరి సెంటర్ వరకు నిరుద్యోగ నిరసన ర్యాలీ నిర్వహించారు. రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రజలకు అభివాదం చేశారు.

మీరు పదికి పది తెస్తే రాష్ట్రంలో 90 కాంగ్రెస్ పార్టీకి వచ్చే బాధ్యతను మేము తీసుకుంటామని సభికుల హర్షద్వానాల మధ్య తెలిపారు. సభలో మాజీ పీసీసీ అధ్యక్షులు వి. హనుమంతరావు, కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే పొందెం వీరయ్య, మాజీ మంత్రులు షబ్బీర్ అలీ, సంభాని చంద్రశేఖర్, మాల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. సభలో పీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఎవరెన్ని ట్రిక్కులు చేసినా.. మనదే హ్యాట్రిక్

(మొదటి పేజీ తరువాయి..)

గత పాలకులు రైతులకు కరెంట్, ఎరువులు ఇవ్వలేదని, ఏం ముఖం పెట్టుకుని ప్రజల వద్దకు వచ్చి ఓట్లు వేయమని అడుగుతారు అని అన్నారు. అకాల వర్షాలకు రైతులు ఎవరూ అధైర్యపడవద్దని, మనది రైతు ప్రభుత్వం అని, మన రైతు నాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఇటీవల పంట నష్టపోయిన రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 10 వేలు ఆర్థిక సహాయం ప్రకటించారని గుర్తు చేశారు. గత రెండు రోజుల క్రితం కురిసిన వడగండ్ల వాన, అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి ఆర్థిక సహాయం ఇచ్చే విధంగా కృషిచేస్తామన్నారు. వ్యవసాయ అధికారులు పంట నష్టం సర్వే జరిపి ప్రభుత్వానికి నివేదిక అందించాలని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సి న బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులను దళారులను నమ్మి మోసపోవద్దని, రైతుల ఖాతాల్లో 15 రోజులు నగదు జమ చేస్తామని మంత్రి హరీష్ రావు తెలిపారు.

**మంత్రి పువ్వాడ మాట్లాడుతూ....**

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాబోయే అసెంబ్లి ఎన్నికల్లో మూడో సారి ముచ్చటగా ప్రజల మద్దతుతో గెలిచి హ్యాట్రిక్ కొట్టిన ఏకైక ముఖ్యమంత్రిగా నిలబెట్టుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని రాష్ట్ర రవాణ శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఆయనతో పాటుగా ఎంపి నాగేశ్వరరావు,



మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి, వద్దిరాజు రవిచంద్రలు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చావు నోట్లో తలపెట్టి, కేసీఆర్ చచ్చుడో, తెలంగాణ వచ్చుడో అని ప్రాణాలు ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, ప్రజా సంక్షేమమే పరమావధిగా, అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు.

**ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ...**

సాగు నీరు లేక వ్యవసాయం దండగ అనే రోజు నుంచి కాలాలతో పని లేకుండా చెరువులలో సాగు నీటిని డిపాజిట్ చేసినట్లుగా చెరువులను నీటి కాల్వలతో కళకళలాడించి వ్యవసాయమే పండుగ అనే స్థాయికి రైతును నడిపించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వాల్సి న నిధులు ఇవ్వకుండా వాస్తవాలను వక్రీకరించి తెలంగాణ ప్రజలకు తప్పుడు లెక్కలు చెబుతున్నారని దుయ్యబట్టారు.

**మాజీ మంత్రి తుమ్మల మాట్లాడుతూ....**

ఖమ్మం జిల్లా ప్రజలకు గోదావరి జలాలను అందించాలని తన చిరకాల వాంఛ, రాజకీయ లక్ష్యమును తీర్చినవారు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రి హరీష్‌రావులని అన్నారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయటం ద్వారా వారు నా ఆశను నెరవేర్చనున్నారని తెలిపారు. కల్లూరు మండలంలో గ్రామాల మధ్య అంతర్గత రహదారులను తానే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కల్లూరు ప్రాంత భౌగోళిక పరిస్థితులను బట్టి చూసి కల్లూరులో డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వ్యవసాయానికి నీటి ఎద్దడి దారుణంగా ఉన్న రిస్థితులప్పుడు ఈ ప్రాంతంలో ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేసి భూములన్నింటిని సస్యశ్యామలం చేశామని అన్నారు. రైతుల పక్షాన, ప్రజల పక్షాన కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు.

**రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి మాట్లాడుతూ....**

హైద్రాబాద్‌ను అన్ని రంగాల్లో అమెరికాకు ధీటుగా అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. తన సొంత సంస్థ నుంచి త్వరలోనే 100 ఉద్యోగాలు ఇస్తామని హామి ఇచ్చారు.

**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ...**

సత్తుపల్లి శాసనసభ్యులు, నా ప్రాణ స్నేహితుడు సండ్ర వెంకట వీరయ్య ఈ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ నిత్య ప్రజాసేవకునిగా అలుపెరుగని సేవలు అందిస్తున్నారని, ఇప్పటికే ప్రజాభిమానంతో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ఉన్న ఆయన్ను మరొకసారి గెలిపించాల్సి న బాధ్యత టీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరి మీద ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలందరి అండదండలతో హ్యాట్రిక్ సీఎంగా ఉండబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు, జట్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, రైతుబంధు జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు డాక్టర్ లక్కినేని రఘు, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ లక్కినేని నీరజా రఘు, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, మండల యూత్ అధ్యక్షులు పెదకంటి రామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, ఎఎంసి వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు, పసుమర్తి చందర్‌రావు, ఎస్‌కె. కమ్లి, కొరకొప్పు ప్రసాద్, సిహెచ్. కిరణ్, బానోతు కృష్ణ, మాజీ జట్పిటిసి మేకల కృష్ణ, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

---

# ఖమ్మం వైపు కదం తొక్కిన కాంగ్రెస్ దళం

**-జెండా ఊపి కాన్వాయిని ప్రారంభించిన పొదెం వీరయ్య**

భద్రాచలం, ప్రభాతవార్త :

నిరుద్యోగుల ఆత్మగౌరవ పోరాటానికి కదం తొక్కడానికి నిరుద్యోగ గళాన్ని వినిపించడానికి విద్యార్థులు, నిరుద్యోగులు, అనుబంధ సంఘాల



సమన్వయంతో భారీ ర్యాలీ దిశగా కాంగ్రెస్ పీసీసీ ఛీఫ్ ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలో జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య నాయకత్వంలో ఖమ్మంలో జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేయడానికి భద్రాచలం నుండి కాంగ్రెస్ నేతలు సోమవారం బయలుదేరారు. వీరిలో టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ల నరేష్, పినపాక నియోజకవర్గ నియకులు బట్ట విజయ్‌గాంధీ, సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్ల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, చింతిరేల సుధీర్, పిరునకి నవీన్, ఉబ్బా వేణు, కొత్త శ్రీను, పిలకా వెంకటరమణారెడ్డి, భజన సతీష్, బర్ల నాగమణి, మాజీ జడ్పీటీసీలు పాల్గొన్నారు.

# బావిలో దూకిన భార్యను రక్షించబోయి భర్త, స్నేహితుడు మృతి

## -రెండు కుటుంబాలలో తీవ్ర విషాదం -ప్రమాదంలో బయటపడిన భార్య రమణమ్మ



*నేలకొండపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:* కుటుంబ కలహాల నేపధ్యంలో బావిలో దూకిన భార్యను కాపాడబోయి భర్త కర్లపూడి నాగరాజు (22), అతని స్నేహితుడు యండ్రాతి జోజి (26) ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి అప్పలనర్సింహపురం గ్రామంలో జరిగింది. ఈ ప్రమాద సంఘటనలో స్నేహితులు ఇరువురు మృతి చెందడంతో గ్రామంలోని రెండు కుటుంబాలలో తీవ్ర విషాదం నెలకొంది. కాగా, మృతుడు కర్లపూడి నాగరాజు భార్య రమణమ్మ ఈ ప్రమాదంలో నుంచి బయటపడి క్షేమంగా ఉన్నారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అప్పలనర్సింహపురం గ్రామంకు చెందిన కర్లపూడి నాగరాజు, భార్య రమణమ్మకు మధ్య గొడవ జరిగిందని వారు చెప్పారు. భర్త ప్రవర్తనతో తీవ్ర మనస్తాపం చెందిన భార్య రమణమ్మ కోపంతో ఊరు ప్రక్కనే ఉన్న వ్యవసాయ బావిలో దూకి చనిపోయేందుకు వెళ్ళింది. తన భార్య రమణమ్మ నిజంగానే బావిలో దూకుతుందేమోననే భయంతో కర్లపూడి నాగరాజు తన స్నేహితుడు యండ్రాతి జోజిని పిలిచి చెప్పాడు. ఇద్దరు కల్సి రమణ్మను వెతికేందుకు వ్యవసాయ బావుల చుట్టూ తిరిగారు. చివరగా మరొక బావి వద్దకు వెళుతుండగా అప్పటికే బావిలో దూకేందుకు సాహసం చేయలేక ఆగిపోయిన రమణమ్మ వారి రాకను గమనించిన భయంతో బావిలోకి దూకిందని గ్రామస్తులు చెప్పారు. బావిలో దూకిన రమణమ్మను కాపాడేందుకు వారు ఇద్దరు కూడా వ్యవసాయ బావిలో దూకారని వారు చెప్పారు. వ్యవసాయ బావిలో నీరు 20 అడుగులకు పైగా ఉండటంతో నాగరాజు దూకిన వెంటనే బావి అడుగుకు చేరుకుని గల్లంతైనాడు. భార్య రమణమ్మ దూకిన వెంటనే ఒక్కసారిగా పైకి రావడంతో నాగరాజు స్నేహితుడు యండ్రాతి జోజి ఆమెను ఒడ్డుకు చేర్చి తను మాత్రం ఊపిరాడక బావి నీటిలో మునిగిపోయాడు. వ్యవసాయ బావి నీటిలో గల్లంతైన కర్లపూడి నాగరాజు, యండ్రాతి జోజి మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది. రెండు కుటుంబాల వారు రోదనలు మిన్నంటాయి. కర్లపూడి నాగరాజు పెయింటింగ్ వర్క్ చేస్తూ జీవనం సాగిస్తుండగా, యండ్రాతి జోజి కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని వెళ్ళదీస్తున్నాడు. నాగరాజుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉండగా, జోజికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న నేలకొండపల్లి పోలీసులు ఇద్దరు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం హస్పిటల్‌కు తరలించి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# నేరాలు-దారుణాలు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కందాళ

*నేలకొండపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:*



అప్పలనర్సింహపురం గ్రామంలో గత రాత్రి ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందిన కర్లపూడి నాగరాజు, యండ్రాతి జోజిల మృతదేహాలను సోమవారం పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలను ఆయన పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయంను ఆయన అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, స్థానిక పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మహిళ మృతి



*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 24* సింగరేణి మండలం సూర్యాతండాకు చెందిన వ్యవసాయ కూలీ బానోతు తార (48) గుండెపోటుతో సోమవారం సాయంత్రం మృతి చెందింది. కుటుంబసభ్యులు భార్య భూక్యా రాములు కథనం ప్రకారం కూలిపనికి వెళ్లి వచ్చిన తార చాతిలో నొప్పి వస్తుందని తెలుపుతున్న క్రమంలో ఆసుపత్రికి తీసుకపోయే లోపు కుప్పకూలి కన్నుమూసింది. మృతురాలికి నలుగురు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని సూర్యాతండా సర్పంచ్ జర్పుల శాంతి, అచ్చు సందర్శించి కుటుంబానికి సానుభూతి తెలిపారు. నిరుపేద కుటుంబం కావడంతో ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు

# అప్పారావు మరణం పార్టీకి తీరని లోటు



## రాష్ట్ర సిపిఎం కార్యదర్శి తమ్మినేని

*తల్లాడ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త* తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుది వరకు ఎర్రజెండాను అభిమానించిన మన్నేపల్లి అప్పారావు మరణం పార్టీకి తీరని లోటని రాష్ట్ర సిపిఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సోమవారం మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో మన్నేపల్లి అప్పారావు స్మారకార్థం నిర్మించిన స్థూపాన్ని ఆవిష్కరించిన అనంతరం పార్టీ జెండాను పోతినేని సుదర్శన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు నారికొండ అర్జునరావు అధ్యక్షతన జరిగిన సభలో తమ్మినేని మాట్లాడుతూ ఎర్రజెండా పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా అప్పారావు పేదల పక్షాన నిరంతరం పోరాటం చేశారని, క్రమశిక్షణకు మారు పేరుగా తల్లాడ మండలంలో పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. తెలంగాణలో బిజెపిని అడుగు పెట్టకుండా చేయడమే ప్రస్తుతం మన ముందున్న కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా సీనియర్ నాయకులు తాతా భాస్కర్‌రావు, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, మండల నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, శీలం ఫకీరమ్మ, నల్లమోతు మోహన్‌రావు, షేక్ మస్తాన్, నన్నే సాహెబ్, మన్నేపల్లి రామారావు, సూరంపల్లి గోపాలరావు, పులి వెంకట నర్సయ్య, కళ్యాణపు కృష్ణయ్య, దొబ్బల సురేష్, ఆదూరి జీవరత్నం, చల్లా నాగేశ్వరరావు, కట్టా వెంకట నారాయణ, నారికొండ అమరేందర్, దూల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు టన్నెల్ ప్రదేశాన్ని పరిశీలించిన కలెక్టర్

## పనులు వేగవంతంగా పూర్తి చేసి సాగునీరందించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్





*సత్తుపల్లి,ఏప్రిల్ 24, ప్రభాతవార్త:* సత్తుపల్లి మండలం, యాతాలకుంట సమీపంలో నిర్మాణ పనులు చేపట్టినటువంటి సీతారామ టన్నెల్ ప్రదేశాన్ని ఖమ్మంజిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సోమవారం పరిశీలించారు. రెండు జిల్లాలకు ప్రధానంగా యాతాలకుంట సమీపంలో నిర్మించతలపెట్టిన టన్నెల్ పనులు నిలిచిపోవడంతో ఈ ప్రాజెక్టు పనులు నిర్మాణాలు తాత్కాలికంగా నిలిచిపోవడం జరిగింది. పరిశీలన అనంతరం కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించిత్వరితగతిన రైతులకు సాగునీరందించే విధంగా కృషి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్‌శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ, తహసీల్దార్ శ్రీనివాసరావు, సీతారామ ప్రాజెక్టు ఇఇ సురేష్ కుమార్, డిఇ దియ్యులు, ఏఈలు సంబంధిత అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# పాత సెంటర్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

## పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులపాత్ర కీలకం

## జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ



*సత్తుపల్లి,ఏప్రిల్ 24, ప్రభాతవార్త:* ప్రభుత్వం అందించే సదుపాయాలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం కూడా పూర్తి స్థాయిలో అందినప్పుడే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని, ఇందుకు ఉదాహరణ సత్తుపల్లి పాత సెంటర్ ప్రాథమిక పాఠశాల అని ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ అన్నారు. సోమవారం సత్తుపల్లి పాత సెంటర్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చిత్తులూరి ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యాశాఖ అధికారి సోమశేఖర్ వర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. విద్యా కార్యక్రమాలతో పాటు సహవిద్యా కార్యక్రమాలను నిర్వహించినపుడే విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. వార్షికోత్సవ వేడుకలో భాగంగా విద్యాకార్యక్రమాల వివరాలతో కూడిన దృశ్య శ్రవణ విశేషాలను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాములు, పాఠశాల క్లాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరరావు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## తల్లిదండ్రులు పిల్లలను చదువుల్లో ప్రోత్సహించాలి

### -మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 24:



తల్లిదండ్రులు పిల్లలను చదువుల్లో ప్రోత్సహించాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలో పీకేసీ-2లో ఫోర్‌మెన్‌గా ఇంచార్జిగా విధులు నిర్వహిస్తున్న గాలం రామకృష్ణ కుమారుడు గాలం సాయిరోహిత్‌కు ప్రోత్సాహక పురస్కారం రూ.1 లక్ష చెక్కును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ యాజమాన్యం కార్మికుల, ఉద్యోగుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సింగరేణి సంస్థ ద్వారా ప్రోత్సాహక పురస్కారం అందుకున్న విద్యార్థులు కష్టపడి చదువుతూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని తల్లిదండ్రులకు, సంస్థకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏరియా ఇంజనీయర్ ఎం.నర్సిరెడ్డి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటికాలిపై వీఓఏల వినూత్న నిరసన

అశ్వాపురం,ఏప్రిల్24,ప్రభాతవార్త.



తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం వీఓఏలు చేస్తున్న సమ్మె ఎనిమిదవ రోజుకు చేరింది.సోమవారం సమ్మె శిబిరాన్ని అశ్వాపురం సర్పంచ్ బానోత్ శారద ప్రారంభించారు.వీఓఏలు ఒంటికాలిపై నిలబడి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు.సమ్మెలో సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సురకంటి అరుణ,వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు శ్రీలత,కార్యదర్శి రమాదేవి,కోశాధికారి సత్యవాణి, సుమలత, కవిత,గోవిందమ్మ,హైమావతి,డి కవిత, స్వప్న, కల్పన, జ్యోతి, ధనమ్మ, అనంతలక్ష్మి, కళావతి, సైదమ్మ, పద్మ, ధనలక్ష్మి, సుగుణ,, ముత్తయ్య, శ్రీనివాస్, నాగరాజు, స్వరూప, లత, కుమారి, సుజాత, భవాని,సమ్మక్క,సుహాసిని,కరుణ,సునీత పాల్గొన్నారు.

## ఇంటింటా ఇంకుడుగుంతల నిర్మాణానికి శ్రీకారం

అశ్వాపురం,ఏప్రిల్24,ప్రభాతవార్త.

మొండికుంట పంచాయతీ లైట్‌హౌస్ కింద ఎంపిక చేసినందున గ్రామంలోని ప్రతి ఇంట్లో ఇంకుడుగుంత,మరుగుదొడ్డి తప్పనిస రిగా వుండాలని కలెక్టర్ ఆదేశాలమేరకు సోమవారం సర్పంచ్ మర్రి మల్లారెడ్డి మండల పరిషత్ అధికారులతో కలిసి పంచాయతీలో ఇంటింటా ఇంకుడుగు ంత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకుడుగుంత లేనివారు స్వంతంగా తీసుకుంటే 6400రూపాయలు చెల్లిస్తామని,స్వంతంగా నిర్మించుకోలేనివారికి ఇతరుల ద్వారా నిర్మిస్తామని,గ్రామంలో ఎవరైనా వ్యక్తిగత మరుగుదొడ్డిలేని కుటుంబాలుంటే పంచాయతీ కార్యాలయంలో తెలియజేయాలన్నారు. ఉపసర్పంచ్ సుధీర్,ఎంపీడీఓ వరప్రసాద్,ఎంపీఓ శ్రీనివాస్,పాల్గొన్నారు.

# నేడు బీఆర్ఎస్ ఆవిర్భావ సభ

### -సభకు హాజరు కానున్న ప్రభుత్వ విప్ రేగా, మాజీ మంత్రి తుమ్మల

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 24:

నేడు మణుగూరు జడ్పీ కో-ఎడ్యుకేషన్ హైస్కూల్ ఆవరణలో పినపాక నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభ నిర్వహించనున్నారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పూర్తి చేశారు. ఈ ఆవిర్భావ సభకు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు హాజరు కానున్నారు. పర్యవేక్షణలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావుతోపాటు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా



మణుగూరు జడ్పీ హైస్కూల్‌లో ఆవిర్భావ సభ ఏర్పాట్లను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా



వారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ సభను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అన్ని మండలాల నుండి జనసమీకరణ చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆవిర్భావ దినోత్సవం సభ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, వట్టం రాంబాబు, యూసఫ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

### -సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 24:




ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ఎన్నికలు ఆరు నెలల ముందుగానే రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ అధికార దాహంతో ప్రచారాలు నిర్వహిస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ప్రచారం కాదు ముందు రాష్ట్రంలో, కేంద్రంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు. బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ మే డే వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. పోడు భూముల పట్టాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ధరఖాస్తులు స్వీకరించిందని ఇచ్చిన హామీ మేరకు సీఎం కేసీఆర్ పట్టాలు ఇవ్వాలన్నారు. వచ్చే నెల 5,6 తేదీల్లో భద్రాచలం పట్టణంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర 3వ సభలు నిర్వహించనున్నట్లు ఇందులో భాగంగా 3, 4 తేదీల్లో ఆదివాసీ సంస్కృతి కార్యక్రమాలతో గిరిజన ఫెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏజె రమేష్, నెల్లూరి నాగేశ్వరరావు, లెనిన్ బాబు, కొడిశాల రాములు, నర్సింహారావు, సాంబశివరావు, రాజు, లక్ష్మన్‌రావు, నాగలక్ష్మి, నాగమణి, పద్మ, ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగాలం శ్రమ అగ్గిపాలు

### విద్యుద్ఘాతంతో మొక్కజొన్న పంట దగ్ధం

చింతకాని ప్రభాతవార్త :



విద్యుద్ఘాతంతో మొక్కజొన్న పంట దగ్ధమై ఆరుగాలం కష్టపడి పండించిన పంట అగ్గిపాలు అయింది. ఈ సంఘటన సోమవారం మండల పరిధిలో నేరడ గ్రామంలో చోటుచేసుకుంది. నేరడ గ్రామానికి చెందిన మంకెన గోవింద రావుకు గల 3 ఎకరాల మొక్కజొన్న పంట విద్యుత్ ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం తన పక్కన పొలంలో గల ట్రాన్స్‌ఫార్మర్ ఒక్కసారిగ షాట్ సర్క్యూట్ అవ్వడంతో మంటలు చెలరేగి నిప్పు రవ్వలు ఎగిరి గోవిందరావు పొలంలో పడటంతో ఈ ప్రమాదం సంబవించింది. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో ప్రమాద స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. అప్పటికే పంట మొత్తం కాలి పోయిందని రైతు తెలిపాడు. చేతికి వచ్చిన పంట ప్రమాదంలో కాలి బుడిద అయిందని బాధిత రైతు లబోదిబో మంటున్నాడు. ఈ ప్రమాదంలో సుమారు 3లక్షల రూపాయల వరకూ నష్టం జరిగిందని బాధిత రైతు విలపిస్తున్నాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని సదరు రైతు డిమాండ్ చేస్తున్నాడు.



## ఆగిఉన్నఆటోను ఢీకొట్టిన లారీ

### - గుర్తు తెలియని వ్యక్తి మృతి

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:



మండలంలోని లోతువాగు పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారిపై ఆగిఉన్న ఆటోను లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అదే విధంగా ఈ ఘటనలో మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని ఆస్పత్రికి తరలించారు. అయితే మృతుడికి సంబంధించిన వివరాలు ఏమీ తెలియరాలేదు. వివరాలు తెలిసిన వారు చుంచుపల్లి సీఐ 8712682031, ఎస్సై ప్రవీణ్ 8712682035 నంబర్లకు సంప్రదించాలని చెప్పారు. మృతుడు రెడ్‌కలర్ టీషర్ట్ వేసుకొని ఉన్నాడని ఎస్సై ప్రవీణ్ తెలిపారు.

# వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి

**-విద్యార్థినీలు చదువుపై దృష్టిసారించాలి**

మధిర,ఏప్రిల్24ప్రభాతవార్త

ప్రసుత్తం నేటి నుండి ప్రారంభం కానున్న వేసవిసెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని వచ్చే విద్యాసంవత్సరం నుండి ప్రారంభమయ్యే తరగతి పాఠ్యాంశాలు, భవిష్యత్ ప్రణాళికపై దృష్టిసారించాలని ఎంఇవో వై.ప్రభాకర్, ఎఎంవో రాజశేఖర్ తెలిపారు. సోమవారం ఈవిద్యాసంవత్సరానికి చివరి రోజు కావడం, విద్యార్థులకు ప్రొగ్రెస్‌రిపోర్ట్‌లను అందచేస్తూ విద్యార్థులు, వారి తల్లితండ్రులతో పలు పాఠశాలల్లో సమావేశాలను ఏర్పాటుచేసారు. మధిర పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. విద్యార్థులు, విద్యార్థినీలు భావిభారతపౌరులుగా దేశసంపదలుగా పేర్కొన్నారు. ప్రత్యేకించి బాలికల చదువు వారిభవిష్యత్‌కు



దోహదపడుతుందన్నారు. ప్రభుత్వపాఠశాలల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు క్రమశిక్షణతో పాఠ్యాంశాలతో పాటు సామాజికసేవాదృక్పదాన్ని అలవర్చుకుంటారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అందివచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని మనోమేధస్సు కోసం సద్వినియోగం చేసుకుని ఉన్నత తరగతుల్లో పాఠ్యవిశేషాలను తెలుసుకోవడం ద్వారా సబ్జెక్టుల్లో మెరుగ్గారాణించవచ్చునన్నారు. తల్లితండ్రులు కూడా విద్యార్థులను విద్యాసంబంధ, సామాజిక బాద్యతల నిర్వహణ విషయాల్లో ప్రోత్సహించాలని కోరారు. జూన్ 15నుండి ప్రారంభం కానున్న కొత్తవిద్యాసంవత్సరానికి విద్యార్ధీనీలను తిరిగి పాఠశాలలకు తప్పకుండా పంపేలా చూడాలని కోరారు. హెచ్‌ఎం.నల్లపు స్వప్న,శైలజ,సామ్రాజ్యలక్ష్మి,రాజ్యలక్ష్మి,కళావతి,షంషాద్‌బేగం,వాణిశ్రీ,మంగ తదితర ఉపాధ్యాయనీలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు అవిశాంత్ర కృషి

కామేపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, వైఫల్యాలను అడుగడుగునా ఎండగడతామని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జడ్పీటీసీ, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోతు వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఎంపీటీసీలు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్‌బాబు, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య అన్నారు. కేంద్ర, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు అవిశ్రాంతంగా సైనికుల్లా కృషి చేస్తామన్నారు. ఖమ్మం నగరంలో టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి



సోమవారం నిరుద్యోగ నిరసన ర్యాలీ, పాదయాత్ర, జన సభకు టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రామిరెడ్డి దామోదర్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ్‌రెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి పిలుపు మేరకు మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, అభిమానులు, నిరుద్యోగులు, మహిళలు, యువజనులు భారీగా తరలివెళ్ళారు. పండితాపురం వద్ద మోటార్ సైకిల్ ర్యాలీని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జడ్పీటీసీ ప్రవీణ్‌నాయక్ పార్టీ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటిగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి చిత్తశుద్ధిని చాటుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ ఆలోత్ మోహన్, యువజన కాంగ్రెస్ నాయకులు బి.లాలు, ముక్తి సాంబశివ రావు, బావుసింగ్, మాలోత్ ప్రేమ్‌కుమార్, ఆలోత్ శివ, లకవత్ వినోద్, నల్లమోతు వెంకటనర్సయ్య, సర్పంచులు బాలునాయక్, నాగయ్య, రామ్‌చందర్, భూక్యా శ్రీరాములు, దండిగల శబరినాథ్, చామంతుల విశ్వనాధం, మత్రు, నాను, బానోతు వస్త్రం పాల్గొన్నారు.

## స్మశానవాటిక సమస్య పరిష్కారం ఎప్పుడు?: బత్తుల గీత

వైరా, ఏప్రిల్24,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో ఉన్న స్మశానవాటిక సమస్యకు పరిష్కారం ఎప్పుడు చూపుతారని ఆ వార్డు కౌన్సిలర్ బత్తుల గీత ప్రశ్నించారు. సోమవారం వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన మున్సిపాల్ సాధారణ సమావేశంలో పోడియం వదనదకు వెళ్లిన బత్తుల గీత మాట్లాడుతూ వార్డులో ఎవరైనా చనిపోతే దహనసంస్కరణ చేసుకోలేని పరిస్థితిలో స్మశానవాటిక సమస్య ఉందన్నారు. దహన సంస్కరణలకు స్మశానవాటిక లేకపోవడమే కారణం అని, స్మశానవాటిక ఏర్పాటు కోసం ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎవరు పట్టించుకోవడం లేదని అన్నారు. అదేవిధంగా వార్డులో విద్యుత్ సమస్య, త్రాగునీటి సమస్య, డ్రైనేజీ పూడికతీత తీవ్రంగా ఉన్నాయని, ఈ సమస్యలు ఎప్పుడు పరిష్కారం అవుతాయని ఆమె అన్నారు.



అనంతరం సమావేశం నుండి బత్తుల గీత బయటికి వెళ్లిపోయారు.

## మున్సిపాలిటీలో ఉన్న సిబ్బంది ఎంతమంది? ఎవరు ఎక్కడెక్కడ పనిచేస్తున్నారు?

వైరా, ఏప్రిల్24,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీలో ఎంతమంది కారినమకులు పనిచేస్తున్నారు. ఎక్కడ ఎక్కడ పనిచేస్తున్నారు అని ఐదో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ ప్రశ్నించారు. సోమవారం జరిగిన మున్సిపాలిటీ సాధారణ



సమావేశంలో కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ మాట్లాడుతూ స్పెసల్ డ్రైవ్‌లో ఎంతమందిని తీసుకున్నారు, ఏ ప్రాతిపదికన తీసుకున్నారు, ఎంతమంది విధులు నిర్వహిస్తున్నారు అనే దానిపై ఒక స్పష్టత లేదని, పారిశుద్ధ్య కార్మికులు ఎంతమంది ఉన్నారు, ఎంతమంది పనిచేస్తున్నారు అని ప్రశ్నించడంతో పాటు ఇంటి పన్నును విపరీతంగా పెరగడం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, విద్యుత్ సమస్య తీవ్రంగా మున్సిపాలిటీలో ఉందని, త్రాగునీటి సమస్యలో అల్లాడుతున్నారని, తక్షణమే సమస్యలు పరిష్కరించాలని అన్నారు.

## దొంగతనం కేసులో వ్యక్తికి 10 నెలలు జైలుశిక్ష

కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:

చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు ఇండ్లలో దొంగతనం చేసిన జూలూరుపాడుకు చెందిన కారం నరేష్‌కు 10 నెలలు జైలుశిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కాసరగడ్డ దీప సోమవారం తీర్పు చెపానపరు. కేసు వివరాలిలా ఉన్నాయి... చుంచుపల్లి మండలం బాబూక్యాంప్ నివాసం దర్రా నరేష్ తన ఫ్యామిలీతో ఉదయం 8.30 గంలకు తన షాప్‌కు వెళ్లి మద్యాహ్నాం ఒంటిగంటకు ఇంటికి రాగా తాళాలు పగులగొట్టి నాగేంద్రస్వామి వెండి పడగలు అరకిలో, నాగేంద్రస్వామి బంగారు పడగలు రెండు తులాలు, చెవిదిద్దులు, బంగారు రింగు ఒక తులం మొత్తం విలువ రూ.85 వేలు గుర్తు తెలియని దొంగలు దొంగిలించారని, రెండవ కేసులో చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీకి చెందిన సింగరేణి ఉద్యోగి ఆకుల వెంకటేశ్వర్లు ఇంట్లో 15 జనవరి 2022న తెల్లవారు జామున ఇంటి వెనుక తలుపులు తీయబడి తన పాయింట్ జేబులోని పదివేల రూపాయలు దొంగిలించారని, మూడవ కేసులో విద్యానగర్‌కు చెందిన ప్రైవేట్ ఉద్యోగి బాజీ సురేష్ 2022 ఫిబ్రవరి 10న సుజాతనగర్‌కు తన అత్తగారింటికి వవెళ్లగా రూ.20 వేలు నగదు చోరీ చేశారు. వీటిపై చుంచుపల్లి ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నారు.




## మంచినీటి ట్యాంకును ప్రారంభించిన సర్పంచ్

**-విశ్రాంత హెచ్‌ఎం వితరణతో నిర్మాణం**



మధిర,ఏప్రిల్24ప్రభాతవార్త

విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మీరాఖాన్ ఆర్ధిక వితరణతో నిర్మాణం చేపట్టిన మంచినీటిట్యాంకును సోమవారం ఖాజీపురం సర్పంచ్ ఫర్జానాబేగం ప్రారంభించారు. గ్రామంలోని ప్రాధమికోన్నత పాఠశాలలో విద్యార్థుల తాగునీటి అవసరాలకోసం నిరంతరం మిషన్‌భగీరధ తాగునీరు అందుబాటులో ఉండే విధంగా 2500లీ. సామర్ధ్యంగల ఈట్యాంకును మీరాఖాన్‌తో పాటు గ్రామవార్డుసభ్యుడు షాహీద్ సహకారంతో చేపట్టారని హెచ్‌ఎం జల్లాసత్యనారాయణ తెలిపారు. ఈకార్యక్రమంలో బాగంగా పాఠశాలలోని విద్యార్థులకు గ్రామపెద్దలు,మాజీ సర్పంచ్ ఎంఎ,రహీం,వార్డుసభ్యులు షాహీద్,ఎస్ఎంసిఛైర్మన్ మొహిద్దీన్‌ల చేతులమీదుగా నూతన వస్త్రాలను పంపిణీచేసారు.

## నిరుద్యోగ నిరసనర్యాలీకి తరలిన శ్రేణులు



మధిరటౌన్,ఏప్రిల్24ప్రభాతవార్త

ఖమ్మం పట్టణంలో సోమవారం టిపిసిసి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగనిరసన ర్యాలీకి మధిర మండలం నుండి కాంగ్రెస్‌పార్టీ,యువజనకాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్ళారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అద్దంకిరవి ఆధ్వర్యంలో ,నియోజకవర్గ అధ్యక్షుడు తూమాటినవీన్‌రెడ్డితో పాటు మండల కాంగ్రెస్‌కమిటి నాయకులు,గ్రామాల నుండి పార్టీ,అనుబంధసంఘాల నాయకులు తరలివెళ్ళారు.

## నేడు బిఆర్ఎస్ ఆత్మీయసభ

మధిరటౌన్,ఏప్రిల్24ప్రభాతవార్త

మధిర నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభను మంగళవారం పట్టణంలోని రెడ్డిగార్డెన్స్ కళ్యాణమండపంలో ఏర్పాటుచేయడం జరిగిందని ఆపార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ లింగాలకమల్‌రాజ్ తెలిపారు. ఈసభకు జిల్లాకు చెందిన రవాణాశాఖమంత్రి పువ్వాడఅజయ్‌కుమార్, ఎంపినామానాగేశ్వరరావు, రాజ్యసభసభ్యులు వద్దిరాజురవిచంద్ర, బండిపార్ధసారధి, ఎమ్మెల్సీ తాతామధు, జిల్లా ఇంఛార్జ్ శేరిసుభాష్‌రెడ్డి, సీడ్స్ కా. ఛైర్మన్ కొండబాల, రైతుబంధుకన్వీనర్ నల్లమలవెంకటేశ్వరరావులతో పాటు పలువురు పాల్గొననున్నారని తెలిపారు. ఉ.10గం.లకు సభ ప్రారంభం అవుతుందని, నియోజకవర్గంలోని అన్నిమండలాలు,గ్రామాల నుండి పార్టీ ముఖ్యనాయకులు హాజరుకావాలని కోరారు.




## సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

జూలూరుపాడు, ఏప్రిల్ 24 - (ప్రభాతవార్త):



మండలంలోని జూలూరుపాడు, కాకర్ల, పడమటి, నర్సాపురం, పాపకొల్లు గ్రామాల్లో సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం మండల వ్యవసాయ అధికారి రఘుదీపిక ప్రారంభించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2060 గాను సీ గ్రేడ్ ధాన్యానికి 2040 ధర నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ తిరుపతిరావు, ఏఈవో గౌస్, సిబ్బంది ఎన్వీ రమణారెడినడ, ఎస్ అమల, నిరంజన్ సాయి, టి.సునీత పాల్గొన్నారు.

## కొత్వాల నారాయణమ్మ వర్ధంతి

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 24 - (ప్రభాతవార్త):



డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మాతృమూర్తి నారాయణమ్మ వర్ధంతిని సోమవారం పాత పాల్వంచలో నిర్వహించారు. ఆమె చిత్రపటానికి కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కొత్వాల సత్య నారాయణ, కొత్వాల నరసింహారావు, కొతత్వల ఉమామహేశ్వరరావు, దోర్నాల పాపారావు, పరిటాల విష్ణుమూర్తి, కుమారెలు, కోడళ్లు, మనుమలు, మనుమరాళ్లు పాల్గొన్నారు.

## కదంతొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 24 - (ప్రభాతవార్త):

తెలంగాణలో నిరుద్యోగుల తరపున కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరుద్యోగ నిరసన ర్యాలీకి టీపీసీసీ వైస్ సెక్రటరీ పోట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, అభిమానులు భారీ కాన్వాయ్‌తో బయల్దేరారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ దావూద్ మాట్లాడుతూ... పేపర్ లీకేజీలు, ఉద్యోగ నియామకాల్లో ప్రభుత్వ నిర్లక్ష్యం, విద్యార్థి వ్యతిరేక విధానాలు, ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధుల విడుదలలో జాప్యం లాంటి తదితర అంశాలపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు ఇవాళ ఖమ్మంలో జరగున్న నిరుద్యోగ ర్యాలీలో పాల్గొనేందుకు వెళ్తున్నట్లు తెలిపారు.



### ఛలో ఖమ్మం నిరుద్యోగ నిరసన దీక్షకు

# భారీ ర్యాలీతో బయల్దేరిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ

**- వంద కార్లతో**

**రేవంత్‌రెడ్డికి మద్దతు**

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 24 - (ప్రభాతవార్త):



నియోజకవర్గం నుంచి టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరగుతున్న నిరుద్యోగ నిరసన దీక్షకు భారీ జన సమీకరణతో వంద కార్ల ర్యాలీతో ఖమ్మంకు బయల్దేరి వెళ్లారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి కాంగ్రెస్ జెండా ఊపి ఎడవల్లి కృష్ణ ఈ ర్యాలీని ప్రారంభించారు. నిరుద్యోగులు ఉద్యోగాలు లేక అనేక సమస్యలతో ఇబ్బందులకు గురవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, తెలంగాణ రాష్ట్రం వచ్చాక నిరుద్యోగుల భవిత మారుతుందని భావించిన నిరుద్యోగులకు నిరాశ కరువైందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకనే నిరుద్యోగుల భవిష్యత్తు మారుతుందని, కేసీఆర్, మోదీ అవలంభిస్తున్న నిరంకుశ పాలనను ఎండగడుతూ తెలంగాణ రాష్ట్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న మహోత్తర నిరుద్యోగ నిరసన దీక్ష విజయవంతం చేసేందుకు బయల్దేరి వెళ్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, నూకల రంగారావు, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, గిన్నారపు నాగేందర్, పల్లపు వెంకటేశ్వర్లు, పైడిపల్లి మనోహర్, బద్ది కిషోర్, సుబ్బారెడినడ, పాంచాల నాగభూషణం, జక్కుల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## వినూతాత్మకంగా సేవా కార్యక్రమాలకు అందిన పురస్కారం

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 24 - (ప్రభాతవార్త):



అక్షర దివిటి దిన పత్రిక ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో సమాజ అభ్యున్నతికి పాటుపడుతున్న సామాజిక కార్యకర్తలను గుర్తించి అంబేద్కర్ సేవాపుం స్కార్ అందించడం జరిగింది. అందులో భాగంగా కొత్తగూడెంలోని రామవరం పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ ముస్తఫా చేపట్టిన పర్యావరణ పరిరక్షణకై మొక్కలు దత్తత తీసుకొని పెంచుతున్నందుకు, రెండు చెత్త బల్లను పారిశుధ్య కార్మికులకు ఇచ్చినందుకు ఈ పురస్కారందక్కింది. అవార్డు అందుకున్న ముస్తఫాను ఆ సంఘం సభ్యులు తులసీరాం, జాకీర్, రమేష్‌కుమార్ మక్కడ్, హరిబాబు, తూముల శ్రీనివాస్, కొత్తూరురవి, మొక్కల వెంకటయ్య, కృష్ణయ్య, మొక్కల రాజశేఖర్, పర్వీన్, సుగుణారావులు అభినందించారు.

## నిరుద్యోగ నిరసన ర్యాలీకి తరలిన కాంగ్రెస్ శ్రేణులు

సుజాతనగర్, ఏప్రిల్ 24 - (ప్రభాతవార్త):

తెలంగాణలో నిరుద్యోగుల తరపున కాంగ్రెస్‌పార్టీ చేపట్టిన నిరుద్యోగ నిరసన ర్యాలీకి సుజాతనగర్ మండల కేంద్రం నుంచి టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు ఆధ్వర్యంలో నాయకులు, అభిమానులు తరలి వెళ్లారు. పేపర్ లీకేజీలు, ఉద్యోగ నియామకాల్లో ప్రభుత్వ నిర్లక్ష్యం, విద్యార్థి వ్యతిరేక విధానాలు, ఫీజు రీయంబర్స్‌మెంట్, నిధుల విడుదలలో జాప్యం తదితర అంశాలపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు ఖమ్మంలో జరిగే ర్యాలీలో రేవంత్‌రెడ్డికి మద్దతుగా పాల్గొనేందుకు తరలి వెళ్తున్నట్లు చెప్పారు.

## అధికారం కోసం బీజేపీ రాజ్యాంగ విరుద్ధమైన మాటలు సరికావు

**- మైనార్టీ జిల్లా అధ్యక్షుడు యాకూబ్‌పాషా**

కొత్తగూడెం, ఏప్రిల్ 24 - (ప్రభాతవార్త):



అధికారం కోసం బీజేపీ రాజ్యాంగ విరుద్ధమైన మాటలతో ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రస్తావించడం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షుడు యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన కేంద్ర హోంమంత్రి పదవిలో ఉన్న అమిత్‌షా ముస్లిం మైనార్టీ వర్గాల్లో అభద్రతా భావం పెంపొందించేలా మాట్లాడటం దేశ ప్రయోజనాలకు దెబ్బతీస్తుందని అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలకు ప్రజాస్వామ్యంలో చోటు లేదన్నారు. కర్ణాటకలో ముస్లింలకు అమలు అవుతున్న నాలుగుశాతం రిజర్వేషన్లు రద్దు చేసి లింగాయత్, వక్కలిగాలకు సమానంగా పంచి అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ది పొందాలని నిర్ణయం తీసుకోవడంతో సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసిందని, తాజాగా చేవెళ్ల సభలో బీజేపీ తెలంగాణలో అమలు అవుతున్న 4 శాతం ముస్లిం రిజర్వేషన్లను ఎస్సీ,ఎస్టీ, బీసీలకు పంచుతాననడం అనైతికతకు నిదర్శనం అన్నారు. ఇలానే ఉంటే వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని అన్నారు.

# వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

**- ఇఫ్టూ జిల్లా కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు డిమాండ్**

జూలూరుపాడు, ఏప్రిల్ 24 - (ప్రభాతవార్త):



వీవోఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఇఫ్టూ జిల్లా కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు డిమాండ్ చేశారు. వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన సోమవారం సంఘీభావం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వీవోఏలకు గత 30 ఏండ్లుగా పనిచేస్తున్నారని, వీరికి ఉద్యోగ భద్రత, గుర్తింపు కార్డులు, ప్రమోషన్లతో పాటు సాధారణ, ఆరోగ్య బీమా సౌకర్యం లేవని, వీటి సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా చాలా కాలంగా పలు నిరసనలు చేసినా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో గత ఎనిమిది రోజులుగా నిరవధిక దీక్షలు చేపడుతున్నారన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ఎస్‌హెచ్‌జీ, ద్వాక్రా సంఘాలను ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి అవగాహన కల్పిస్తున్నారని, సభ్యులకు లోన్లు ఇప్పించి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహిస్తున్నారని, ద్వాక్రా సంఘాల లావాదేవీలన్నీ రికార్డు చేస్తూ ఆన్‌లైన్ ఎంట్రీ చేస్తున్నారని, సంఘాల పనులే కాకుండా ప్రభుత్వసంక్షేమ పథకాలు కూడా అమలయ్యేలా వీరు కృషి చేస్తున్నారని, వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. కనీస వేతనం రూ.25 వేలు ఇవ్వాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, రూ.10 లక్షల సాధారణ, ఆరోగ్య బీమా సౌకర్యం కలినపంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వల్లోజి రమేష్, వీవోఏల మండల అధ్యక్షురాలు కడియాల ఉమ, రేపాల లక్ష్మీ, బచ్చల రామకృష్ణ, సత్యవతి, సున్నా లక్ష్మీ, శాంతమ్మ, బాలకోటేశ్వరి, రుక్మిణి పాల్గొన్నారు.

# కారుణ్య నియామక పత్రాలు అందజేత



కొత్తగూడెం, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తూ మెడికల్ ఇన్‌వాలిడేట్, చనిపోయిన కార్మికులు కారుణ్య నియామకాల కోసం ధరఖాస్తు చేసుకున్న అర్హత కలిగిన వారి డిపెండెంట్లకు సోమవారం ఉదయం 11 గంటలకు కారుణ్య నియామక పత్రాలను ఏరియా ఇంచార్జి జీఎం సుధాకర్‌రావు అందజేయడం జరిగింది. వీరితో పాటు ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని వీటిని అందించారు. సింగరేణి సీఎండీ శ్రీధర్ ఆదేశాలతో మెడికల్ ఇన్‌వాలిడేట్, చనిపోయిన కార్మికుల అర్హత కలిగిన పిల్లలకు వీటిని అందిస్తున్నామని, ఈ నెలలో మొత్తం ఆరు మందికి కారుణ్య నియామక పత్రాలు అందించామని, శ్రద్ధగా క్రమశిక్షణతో నాగాలు లేకుండా పనిచేసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఇంచార్జి ఏజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, సీనియర్ పీవో మజ్జి మురళి, ఆఫీస్ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ ఇంద్రావతి, రామాల ప్రసాద్‌లు పాల్గొన్నారు.




## బదిలీపై వెళ్తున్న ఎస్టేట్ అధికారికి వీడ్కోలు సన్మానం

కొత్తగూడెం, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:



ఏరియా ఎస్టేట్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అడిషనల్ మేనేజర్ రామకృష్ణ బదిలీపై జేవీఆర్‌వోసీ మేనేజర్‌గా వెళ్తున్నందున కార్యాలయ సిబ్బంది అందరూ ఎస్టేట్ ఆఫీసర్ తౌర్యా ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. శాలువ కప్పి సత్కరించారు. ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాస్, డీజీఎం సర్వే సదానందం, సుష్మ, త్రిపాఠి, హానోక్ రాజు, చైన్మన్ శంకరయ్యలు పాల్గొన్నారు.

## నేడు ఉపాధిహామీ పథకం ప్రజావేదిక

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త: మండలంలోని 31 పంచాయతీల్లో 1.1.2020 నుంచి 31.12.2023 వరకు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులన్నింటిపైన మొదటి విడత సామాజిక తనిఖీని గ్రామస్థాయిలో ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించడం జరిగిందని, ఇందులో భాగంగా తనిఖీలో వచ్చిన అంశాలపై చర్చించేందుకు ప్రజావేదికను మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీదేవిపల్లిలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఎంపీపీ, జెడ్పీటీసీతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ మెంబర్లు, ఉపాధి హామీ అధికారులు, గ్రామ సభలు, ఉపాధి హామీ వేజ్ స్పీకర్స్ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## న్యాయ సేవలు కలకాలం గుర్తుంటాయి

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త: ప్రజలకు సత్వరమే అందించిన న్యాయ సేవలు వారి మదిలో కలకాలం గుర్తుండి పోతాయని మలిదశ తెలంగాణ ఉద్యమ నేత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్ మహబూబాబాద్‌కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు దిండిగల రాజేందర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి సత్కరించారు. మొక్కను బహూకరించారు. న్యాయాన్ని ప్రతికించేందుకు న్యాయమూర్తులు అందించే సేవలు చిరస్మరణీయం అని, వందమంది దోషులు తప్పించుకున్నా పర్వాలేదు కానీ ఒక్క నిర్దోషికి కూడా శిక్ష పడకూడదనే భావనతో న్యాయ సేవలను కొనసాగించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పొనగోటి కిషన్, మూడ్ జయరాంలు పాల్గొన్నారు.

## వీవోఏల సమ్మెకు సేవాలాల్ సేన మద్దతు

పాల్వంచ అర్బన్, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:




న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని పాల్వంచ తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీవోఏలు చేస్తున్న నిరవధిక సమ్మెకు సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ భద్రు నాయక్ మద్దతు తెలిపారు. సోమవారం 8వ రోజు ఈ సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 900 మంది, మండలంలో 60 మంది దాకా పనిచేస్తున్న ఐకేపీ ఏపీఎంలకు నెలకు రూ.3600 వేతనం ఇస్తున్నారని, వారి శ్రమను దోపిడి చేస్తున్నారని అన్నారు. కనీసం నెలకు రూ.20 వేలు వేతనంతో పాటు ఉద్యోగ బద్రత కల్పించాలని కోరారు. దాసరి రమేష్, వరగాని అనురాధ, రమాదేవి, ఉమామహేశ్వరి, సుజాత, లలిత పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల సమావేశాన్ని జయప్రదం చేయండి

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:



ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో మంగళవారం కొత్తగూడెం క్లబ్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ప్రతినిధుల సమావేశానికి నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ పిలుపునిచ్చారు. సోమవారం రామవరంలో జరిగిన సమావేశంలో నాయకులకు, కార్యకర్తలకు ఆయన సూచనలు చేశారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్‌లో ఎమ్మెల్యే నాయకత్వంలో ఈ సమావేశం జరగనుందని, ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు మద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఇంచార్జి ఎమ్మెల్సీ భానుప్రసాద్, ఎమ్మెల్సీ తాతా మధు, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావ్‌లు పాల్గొంటారని అన్నారు. ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, గౌస్, రామవరం బీఆర్ఎస్ నాయకులు కూరపాటి సుధాకర్, కూరగాయల శ్రీను, రుక్మిణి, దాబా నాగేశ్వరరావు, సూరిబాబు, అరుణ్, శ్యాం, బచ్చు శివప్రసాద్, శ్రీకాంత్, రాజేందర్, మజీద్, దొమ్మేటి నాగేశ్వరరావు, కొయ్యడ శ్రీనివాస్, కనకరాజు, ఆవుల సంజీవరావు, తిరుపతి, అవునూరి చంద్రయ్య, పురుషోత్తం, చైతన్య, కళావతి, టైలర్ శ్రీనివాస్, నగేష్, లచ్చిరాం, తోగరు రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

## సింగరేణి సేవా సమితి వృత్తి విద్యా కోర్సుల శిక్షకులకు గౌరవ వేతనాలు చెల్లింపు

కొత్తగూడెం, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త: సింగరేణి సంస్థ సామాజిక బాధ్యతగా మహిళలు, ఆర్థికంగా స్వాలంభన సాధించే దిశగా సింగరేణి సేవా సమితి కార్పోరేట్ ఆధ్వర్యంలో గత ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన వివిధ వృత్తి విద్యా కోర్సుల శిక్షకులకు హెడ్డాఫీస్‌లో సోమవారం జీఎం పర్సనల్ బసవయ్య చేతుల మీదుగా చెక్కులు అందించారు. సేవా సమితిలోని మహిళలు చేసిన ఉత్పత్తులకు స్థానికంగానే కాకుండా రాష్ట్రస్థాయిలో కూడా మంచి ఆదరణ ఉందని, ఇటువంటి స్వయం ఉత్పత్తులతో మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సింగరేణి యాజమాన్యం సామాజిక బాధ్యతగా నిర్వహిసునతన్న సింగరేణి సేవా వృత్తివిద్యా కోర్సుల్లో శిక్షణ ఇచ్చిన శిక్షకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు సుజాత, శ్వేత, కవిత, దియా సుల్తానా, ఇందుమతి, మెహబీనా సుల్తానా, ఎండీ యాకూబీలతో పాటు డీజీఎం పర్సనల్ శ్రీనివాసరావు, ధన్పాల్ శ్రీనివాస్, సీనియర్ పీవోలు శివకుమార్, గట్టు స్వామి, సుశీల్‌కుమార్, షరీఫ్‌లు పాల్గొన్నారు.



## సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపీపీ

చుంచుపల్లి, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:



మండలంలోని బాబూక్యాంప్ పంచాయతీ పరిధిలోని బైపాస్‌రోడ్డు వద్ద నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్‌కు ఎంపీపీ నిధులు రూ.59 లక్షలతో సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ బదావత్ శాంతి శంకుస్థాపన చేశారు. బైపాస్‌రోడ్డు నుంచి పోలీస్ స్టేషన్ వరకు సీసీ రోడ్డు పనులు జరగనున్నాయి. కొబ్బరికాయలు కొట్టి పనులను ఆమె ప్రారంభించారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడేదే లేదని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాబూక్యాంప్ సర్పంచ్ గుగులోత్ బాబురావు, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ వీరభద్రం, సెక్రటరీ విజయ్, వార్డు మెంబర్లు శ్రీను, మాధవి, సుబ్బారావు, రవి, వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్, శివకుమార్‌లు పాల్గొన్నారు.

## కూలీలైన్‌లో కంటి వెలుగు శిబిరం

### - ప్రారంభించిన కౌన్సిలర్ బీమా శ్రీవల్లి శ్రీధర్

కొత్తగూడెం మున్సిపల్, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డు కూలీలైన్‌లో సోమవారం నుంచి ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ బీమా శ్రీవల్లి - శ్రీధర్‌ల ఆధ్వర్యంలో అందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వం ప్రతీ ఒక్కరికీ కంటి చూపు సరిగా ఉండాలని, ఎవరూ కూడా కంటి సమస్యతో బాధపడవద్దనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, వార్డు ప్రజలందరూ తప్పనిసరిగా వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కూలీలైన్‌లోని నేహా ఫంక్షన్ హాల్‌లో అందరికీ అనువుగా ఉండేలా ఈ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, కంటి సమస్య ఉన్న వారిని గుర్తించి కళ్లజోళ్లు అందిస్తున్నారని, సమస్య మరీ తీవ్రంగా ఉన్న వారికి సర్జరీలకు రిఫర్ చేస్తున్నారన్నారు.

# ప్రజావాణి ధరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

కొత్తగూడెం, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:



ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల జిలాలన అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పెండింగ్‌లో ఉంచవద్దని, పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. భద్రాచలం మండలం అశోక్‌నగర్ కాలనీకి చెందిన బందారు కళావతి, చర్ల మండలం కొయ్యూరు గ్రామానికి చెందిన దుబ్బ రాజు, టేకులపల్లి మండలం శంభునిగూడెం గ్రామానికి చెందిన కుక్కముడి సౌజన్య, ముల్కలపల్లి భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన తాళ్ల వీరయ్య, అశ్వాపురం మండలం మొండికట్టకు చెందిన కందాళ వెంకటరెడ్డి, కొత్తగూడెం మండలం రామవరం గ్రామానికి చెందిన సుధీష్ణ, అశ్వారావుపేట మండలం మొద్దులమడ గ్రామానికి చెందిన కట్టా భీమయ్యలు తమ ధరఖాస్తులను అందజేశారు. వెంటనే కలెక్టర్ వాటిని పరిశీలించి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీజన్లు సమ్మె చేయడం తగదు

**- కూర్చొని సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి**

**- జెన్కో విజిలెన్స్ ఓఎస్డీ వినోద్‌కుమార్**

పాల్వంచ, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:



ఇప్పటికే జెన్కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు వేతన సవరణ జరిపి అందరికీ సమానంగా ప్రకటించారని, ఇకపై ఆర్టీజన్లు సమ్మె చేయడం తగదని జెన్కో విజిలెన్స్ ఓఎస్డీ వినోద్‌కుమార్ స్పష్టం చేశారు. కేటీపీఎస్ 5వ దశ ఎంసీఆర్ హాల్‌లో కేటీపీఎస్ కాంప్లెక్స్ సీఈలు ఎం.ప్రభాకర్‌రావు, పి.వెంకటేశ్వరరావులతో కలిసి ఆయన ఆర్టీజన్లతో సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. వారితో మాట్లాడుతూ... ఆర్టీజన్ల పీఆర్సీ, వారి సమస్యల పరిష్కారం కోసం 25.4.2023 నుంచి ఆర్టీజన్లు తలపెట్టిన నిరవధిక సమ్మె, సంస్థపై దాని ప్రభావాలు తదనంతర పరిణామాలను కూలంకషంగా వివరించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఏదైనా సమస్యలు ఉంటే సీఎండీతో కూర్చొని చర్చించుకొని పరిష్కరించుకోవాలని కానీ, లేని పక్షంలో ఆర్టీజన్లు తీవ్రంగా నష్టపోతారని, విధుల నుంచి తొలగించే అవకాశాలు కూడా లేకపోలేదని, ఇది తాను ఆర్టీజన్లపై గౌరవంతో, ప్రేమతో తెలియజేస్తున్నానని, ఆర్టీజన్లు సమ్మెను విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు వి.వెంకటేశ్వర్లు, జంగయ్య, అప్పాజీ, ఆర్టీజన్లు పాల్గొన్నారు.

## మీ సేవా కేంద్రంలో అనధికార ఆయుర్వేద

# మందులు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

సుజాతనగర్, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:



మండల కేంద్రమైన సుజాతనగర్‌లో ఉన్న మీ సేవా కేంద్రంలో అనధికారికంగా వివిధ రకాల పేర్లతో మౌలిక ఔషధాలు, ఇతర ఆయుర్వేద మందులు అమ్ముతున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఐటీడీఏ పీవో గౌతమ్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్‌నాయక్ మాట్లాడుతూ.. సుజాతనగర్‌లో ఎస్టీ (ఎరుకల) సామాజిక వర్గానికి చెందిన విజయ్‌కుమార్ అనే వ్యక్తికి మీ సేవా కేంద్రం కేటాయించబడిందని, అయితే అతనికి బదులుగా ఇతని పేరుతో ఓసీ సామాజిక వర్గానికి చెందిన వంగవీటి కిరణ్‌కుమార్ అనే వ్యక్తి మీ సేవా కేంద్రాన్ని నడిపిస్తున్నాడు. ఇతను సుజాతనగర్‌కు చెందిన తన బావమరిది కంచర్ల వాసు సహాయ సహకారాలతో కిరణ్‌కుమార్ మీ సేవా కేంద్రంలో దీర్ఘకాలిక రోగాలు శాశ్వతంగా తగ్గుతాయని అమాయక ప్రజలను నమ్మించి మీ సేవా కేంద్రంలో అనధికారికంగా వివిధ రకాల పేర్లతో మూలికా ఔషధాలు, ఇతర ఆయుర్వేద మందులు అమ్ముతున్నాడు. అయితే సీతంపేట బంజరకు చెందిన భూక్యా లక్కు అనే వ్యక్తికి షుగర్‌కు సంబంధించిన మందు ఇస్తామని చెప్పి ఈ నెల 18వ తేదీన తన మీ సేవా కేంద్రానికి పిలిపించి సదరు వంగవీటి కిరణ్ హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ లిక్విడ్ మందు గ్లాసులో పోసి ఇవ్వడం జరిగింది. ఈ మందు తాగి అతని శరీరం మొత్తం విషలుత్యంగా మారి ఆ మందు తాగిన అరగంటలోనే మరణించాడు. వీరు అనేక దీర్ఘకాలిక రోగాలు తగ్గుతాయని అమాయక ప్రజలను నమ్మించి రకరకాల ఔషధాలను మీ సేవా కేంద్రంలో అధిక ధరలకు అమ్ముతున్నాడు. గిరిజనుడు మరణించడానికి కారణమైన వంగవీటి కిరణ్‌తో పాటు తన బావమ్మరిది కంచర్ల వాసులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీసు వారికి తగిన ఆదేశాలు ఇచ్చి మరణించిన వ్యక్తి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాయం సత్యనారాయణ, గణేష్ నాయక్, శ్రీకాంత్ నాయక్‌లు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలపై చర్చించిన టీబీజీకేఎస్

కొత్తగూడెం, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:



తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో జేవీఆర్‌వోసీ పీవో వెంకటాచారితో కార్మిక సమస్యలపై చర్చించారు. వేసవి చలువ పందిళ్లు, మంచినీళ్ల కుండలు, ఈపీ సీహెచ్‌పీలో రెస్ట్ హాల్, వాటర్ కూలర్, బస్సు షెల్టర్ ఏర్పాటు గురించి చర్చించారు. అదే విధంగా కార్మికులందరితో మాటలు కలిసి మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ రమేష్‌బాబు, మాధవరెడ్డి, జేఎస్ఆర్ మూర్తి, మురళీకృష్ణ, చెన్నకేశవరావు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకవర్ధని డిగ్రీ కాలేజీ ఫేయిర్‌వెల్ డే

**- పాల్గొన్న విద్యాసంస్థల చైర్మన్ లయన్ ఎంవీ చౌదరి**

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:




విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించి అటు తల్లిదండ్రులకు,... ఇటు కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వివేకవర్ధని విద్యాసంస్థల చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎంవీ చౌదరి ఆకాంక్షించారు. సోమవారం మండలంలోని కళాశాలలో జరిగిన ఫెయిర్‌వెల్ డే వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. వివేకవర్ధని డిగ్రీ, పీజీ కళాశాలలో అత్యంత ఘనంగా వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, గడిచిన 25 సంవత్సరాల్లో మారుతున్న విద్యావిధానాలకు అనుగుణంగా అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ ప్లేస్‌మెంట్‌ను సాధిసూనత విద్యార్థుల భవిష్యత్తు కోసం మరింత మెరుగు పరిచేందుకు కళాశాల అధ్యాపక బృందంతో పాటు యాజమాన్యం చేస్తున్న కృషి అమోఘం అని అన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సీఈవో చైతన్యకృష్ణ, ప్రిన్సిపాల్ సతీష్ వర్మ, డీన్ సాయి, అధ్యాపకులు పాల్గొన్నారు.



## టీడీపీ అధ్యక్షుడిని కలిసిన జిల్లా నాయకులు

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను సోమవారం టీడీపీ జిల్లా నాయకుడు కనుకుంట్ల కుమార్, కాపా కృష్ణమోహన్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో పార్టీ పటిష్టత, రాబోయే ఎన్నికలు, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే విషయాలపై చర్చించారు.




## సమస్యలు పరిష్కారం అయ్యేదాక సమ్మె కొనసాగించాలి

**-సీఐటీయూ మండల అధ్యక్షురాలు కొర్సా చిలకమ్మ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వివోఏలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించేంత వరకు వివోఏలు చేస్తున్న సమ్మె కొనసాగించాలని సీఐటీయూ మండల అధ్యక్షురాలు కొర్సా చిలకమ్మ పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండలం వీవోఏలు చేస్తున్న సమ్మె సోమవారం 8వ రోజుకు చేరుకుంది. లక్ష్మీనగరం గ్రామంలోని సమ్మె శిభిరాన్ని కొర్సా చిలకమ్మ సందర్శించి మాట్లాడుతూ .. వీవోఏలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అప్పటి వరకు వీవోఏల శ్రమ కొనసాగుతుందని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వీవోఏలకు కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని, అర్హులైన వీవోఏలను సీసీలుగా ప్రమోషన్‌లు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వీవోఏలు ఒంటి కాళ్ళతో నిలబడి ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కే.నాగరాజు, గుట్టయ్య, లక్ష్మీ, కిషన్, కుమారి, లత, భద్రమ్మ, సూర్యకుమారి, కొండమ్మ, వెంకటేష్, నరేంద్ర, అరుణ, రమేష్, రాజేశ్వరి, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

**-ప్రగళ్ళపల్లిలో కంటి వెలుగును ప్రారంభించిన సర్పంచ్ లక్ష్మి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణ కోసం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రగళ్ళపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జుంజురి లక్ష్మి అన్నారు. ప్రగళ్ళపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం ఆమె ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. కంటి చూపు సరిగా లేని ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని కంటి పరీక్షలు చేయించుకుని ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న కళ్ళద్దాలను తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం వైద్యాధికారి డా.పుల్లారెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, ఏ.ఎన్.ఎం శ్యామల, పలువురు ఆశావర్కర్‌లు జుంజురి జైసింహా, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## విఓఏలకు అండగా ఉంటాం మాజీ శాసనసభ్యులు పాయం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

విఓఏలు తమ న్యాయమైన కొర్కెల పరిష్కారం కోసం చేపట్టిన దీక్షలకు పొంగులేటి సైన్యం అండగా ఉంటుందని పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లో ఐకేపీ, విఓఏలు చేపట్టిన నిరసన దీక్ష 8వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఆయన దీక్షా శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో కూడా వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మాజీ పీఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ప్రభాకర్ యాదవ్, జి.క్రాంతిరెడ్డి, మాడుగుల హరీష్, గుంపల శ్రీను, కణసాని నవీన్ తదతరులు పాల్గొన్నారు.

## రేగాకి విఓఏలు వినతి పత్రం అందజేత

**-సానుకూలంగా స్పందించిన రేగా**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గత 8 రోజులుగా విఓఏలు కనీస వేతనం చెల్లించాలి అంటూ నిరాహార దీక్ష చేస్తూ నిరసన కార్యక్రమం చేస్తున్న నైనంలో సోమవారం బూర్గంపహాడ్ తహసిల్దార్ కార్యాలయంలో చెక్కుల పంపణీ కార్యేక్రమానికి విచ్చేసిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విఫ్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావుకి వారి న్యాయబద్ద డిమాండ్లను తీర్చాలి అని వినతి పత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన రేగా ఈ విషయంపై ముఖ్యమంత్రికి విషయాన్ని వివరించి మీ సమస్యపై చర్చిస్త అని హామీ ఇచ్చారు. దీంతో వారు రేగా హామీపై ఆనందం వ్యక్తం చేశారు. రేగాతోపాటు తహసిల్దార్ భగవాన్‌రెడ్డి, బూర్గంపహాడ్ జడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, స్వసైటి చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల ప్రెసిడెంట్ గోపిరెడ్డి రమణారెడ్డి, రెడ్డిపాలెం, ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యులు వల్లురిపల్లి వంశీ కృష్ణ, ఐటీసీ టీఎన్‌టీయుసీ అధ్యక్షులు సానికొమ్ము శంకర్‌రెడ్డి, సర్పంచ్ భూక్యా శ్రావణి, కోయాగూడెం సర్పంచ్ తుపాకుల రామలక్ష్మి, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్.ఎస్.ప్రవీణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మండల బీఎస్పీ నాయకులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



హైదరాబాద్‌లో బిఎస్పి పార్టీ కార్యాలయంలో బహుజన్ సమాజ్ పారీన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ని సోమవారం అలెంకోటి సతీమని స్వరూప, జిల్లా కార్యదర్శి కె.వి.రమణ, మణుగూరు మండల అధ్యక్షులు మల్లికార్జున్, మడకం శ్రీను, సోంబాబు తదితరులు మార్యదపూర్వకంగా సమావేశం కావడం జరిగింది. బహుజన్ సమాజ్ పార్టీ పినపాక నియోజకవర్గ ఇంచార్జి అలంకోటి పై స్థానిక బిఆర్ఎస్ ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రోద్బలంతో పోలీసులు, తహసిల్దార్‌లు ముందస్తు ప్రణాళిక బద్దంగా ఆక్రమంగా పిడి యాక్ట్ కేసులు బనాయించి హైదరాబాద్ చర్లపల్లి జైలుకు పంపించడం గురించి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో వివరంగా చర్చించారు. రాష్ట్రంలో, పినపాక నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీకి వస్తున్న ఆదరణను తట్టుకోలేక ని యోజకవర్గ ఎమ్మెల్యే రేగా కాంతారావు అక్రమ కేసులు బనాయించి చర్లపల్లి జైలుకు పంపించడం జరిగింది. కానీ ఇటువంటి కేసులకు బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు భయపడే ప్రసక్తే లేదు. బహుజన్ సమాజ్ పార్టీ నాయకులుపై కేసులు పెడుతున్నారంటే బహుజన్ సమాజ్ పార్టీకి వారు భయపడుతున్నారు అని అన్నారు.

## జూనియర్ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేసి ప్రొబేషన్ పిరియడ్‌ను డిక్లర్ చేయాలని గత కొన్ని రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులను నిర్వహిస్తున్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో దుమ్ముగూడెం మండలంలో పనిచేస్తున్న 32 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రొబేషన్ డిక్లర్ చేయాలని నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించి ఉద్యోగస్తులను క్రమబద్ధీకరణ చేయాలని, ఓపీఎస్‌లను, జేపీఎస్‌లుగా గుర్తించాలని ముఖ్యమంత్రి కేసిఆర్‌కు పోస్టుకార్డులు ద్వారా తెలియజేసి పంపిస్తున్నట్లు కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు ఆసరా

**-పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా**

**-కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ ప్రభుత్వ విఫ్**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నందు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు 16 మంది లబ్దిదారుకుల రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.16లక్షల విలువ గల చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ రేగా కాంతారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని, సంక్షోభంలోనూ సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. 2014 ముందు ఆడబిడ్డలకు పెళ్లి చేయాలంటే పేదవారు అప్పు చసి పెళ్లి చేసేవారని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకివచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ ఆడబిడ్డలకు మేనమామగా మారి రూ.1,00,116 ఆడ బిడ్డలకు సర్కార్ కానుకగా చెక్కుల రూపంలో నేరుగా అందజేయడం జరుగుతున్నది అన్నారు. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాన్ని అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు.

## ఆదివాసీ గిరిజన గ్రామాలకి అండగా ఉంటా

**-వారి అభివృద్ధికి, సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తా..**

**-గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి..**

**-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు,**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండలంలోని సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని ఆదివాసీ గ్రామమైన చంద్రయ్య గుంపు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పలువురు ముఖ్యనాయకులతో కలిసి వారి సమస్యలు తెలుసుకోవడానికి వెళ్లి అక్కడ స్థానిక ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలోని గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ సారథ్యంలో అభివృద్ధి జరుగుతున్నది అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, గ్రామాల అభివృద్ధి కోసం మన రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. వారికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఇబ్బందులను అధిగమించడానికి ప్రత్యేక దృష్టి పెట్టి త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. దానితోపాఉట రహదారి సౌకర్యం, కరెంటు వంటితోపాటు అనేక సమస్యలు ఉన్నాయి. తదితర అభివృద్ధి ఏర్పాట్లపై త్వరలోనే కృషి చేస్తామాన్నరు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.



# కేంద్ర నిధులతో మరుగుదొడ్డి నిర్మాణం

**-7వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం**

**-బండారుగూడెంలో పేరెంట్స్ కమిటీ సమావేశం**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల అవసరాల కోసం కేంద్ర ప్రభుత్వ నిధులతో మరుగుదొడ్డి నిర్మాణ పనులను ప్రారంభించారు. గత కొంతకాలం క్రితం మరుగుదొడ్డి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. కాగా సంబంధిత అధికారులు బండారుగూడెం పాఠశాలలో సుమారు రూ. 2.5లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులతో మరుగుదొడ్డి నిర్మాణ పనులను చేపట్టారు. ఈ మరుగుదొడ్డి నిర్మాణంలో విద్యార్థులకు అవసరాలకు సరిపడా వెస్ట్రేన్ బేషన్‌తో పాటు ర్యాంపు సౌకర్యంతో మరుగుదొడ్లను నిర్మిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామానికి చెందిన బండారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలకు కేంద్ర ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం ఆనందించదగ్గ విషయమని ఆయన అన్నారు.

**-పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం**

జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు విద్యాసంవత్సరం చివరి రోజైన సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏడవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని కూడా నిర్వహించారు. బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాల యూనిసెఫ్ 2023 ప్రచురించే పుస్తకంలో అంతర్జాతీయంగా స్థానం లభించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని, దీనికి పాఠశాల హెచ్‌ఎం బెక్కంటి శ్రీనివాసరావు కృషి, పట్టుదల ఉందని, స్థానిక సర్పంచ్ కాటిబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యకమిటీ చైర్మన్ కుంజా నాగేశ్వరరావు, పలువురు గ్రామస్తులు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

**- చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి వారి అభ్యున్నతికి తోడ్పడుతున్నామని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం బిఆర్‌ఎస్ పార్టీ 49, 50 డివిజన్ల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి శాసన మండలి డిప్యూటి స్పీకర్ ఎమ్మెల్సీ బండ ప్రకాష్, చీఫ్‌విప్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ గల్లీలకు వచ్చి మొసలి కన్నీరు వస్తున్న బిజెపి నాయకులను దీటుగా ఎదుర్కోవాలని ఆయన అన్నారు. 40 సంవత్సరాల గుడిసెవాసుల కలను సీఎం కేసిఆర్ సాకారం చేశారు. సీఎం కేసిఆర్ అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లవలసిన బాధ్యత మనపై ఉన్నది బీఆర్‌ఎస్ కుటుంబం అని అన్నారు. అమిద్‌షా ఢిల్లీ నుంచి వచ్చి తెలంగాణకు ఏమైనా ఇస్తాడు అనుకుంటే ఉన్న ముస్లింల రిజర్వేషన్‌ను రద్దు చేస్తామనడం దురదృష్టకరమని అన్నారు. కేఆం ప్రభుత్వం కోచ్ ఫ్యాక్టరీ ఇస్తామని చెప్పి పివోహెచ్‌ను ఇస్తామంటున్నది. రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇవ్వడం లేదు. తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజిని ఇవ్వడం లేదు. ఐటిఐఆర్ ప్రాజెక్టును రుద్ద చేశారని అన్నారు.

శాసన మండలి డిప్యూటి స్పీకర్ బండ ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణలో అమలు అవుతున్న పథకాలు అనేక రాష్ట్రాలలో అమలు చేస్తున్నారు. టిఎస్ఐ పాస్‌ను భారత పరిశ్రమిక రంగంలో ఉపయోగిస్తున్నారని అన్నారు. 24గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నా ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. అన్ని రాష్ట్రాలలో పవర్ హాలిడేస్ ఉన్నాయి. ఎల్ఐసి లాంటి లాభాలు ఆర్జించే సంస్థలను ఆదాని, అంబానీలకు అప్పగిస్తున్నారు. కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రి అయినప్పటి నుంచి ఒక్క రూపాయి తీసుకురాలేదు. బిజెపి నాయకులు, బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని అడిగే అర్హత లేదు అని అన్నారు. అబద్దాలు వల్లించే అమిత్‌షా మాటలు నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, లైబ్రెరి చైర్మన్ అజీజ్‌ఖాన్, కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మైనార్టీ కమీషన్ సభ్యులు దర్శన్‌సింగ్, బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు తాళ్లపెల్లి జనార్ధన్‌గౌడ్ కార్పొరేటర్లు ఎనుగుల మానస రాంప్రసాద్, నెక్కొండ కవిత, కిషన్, డివిజన్ అధ్యక్షులు బిఆర్‌ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

పర్వతగిరి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

ప్రతిమ రిలీఫ్ హాస్పిటల్ వారి ఉచిత వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజుయాదవ్ అన్నారు. పర్వతగిరి మండలం, వడ్లకొండ గ్రామంలో ప్రతిమ రిలీఫ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో గ్రామంలో బీపీ, షుగర్, అనారోగ్యంతో బాదపడుతున్న వారికి ఉచిత ఓపీ, వైద్య పరీక్షలు, హాస్పిటల్ వారి సొంత వాహనంలో హాస్పిటల్‌కు వారి సొంత వాహనంలో హాస్పిటల్‌కు తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం గ్రామానికి సొంత వాహనంలో పంపించే కార్యక్రమాన్ని వడ్లకొండ గ్రామంలో అనారోగ్యంతో బాదపడుతున్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండలం అధ్యక్షుడు అమడగాని రాజుయాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పలయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రతితిమ రిలీఫ్ హాస్పిటల్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ ప్లీనరి సభను విజయవంతం చేయాలి

రాయపర్తి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త



నేడు పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్‌లో నిర్వహించే నియోజకవర్గ స్థాయి ప్లీనరి సభకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని మైలారం గ్రామంలో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లేతాకుల సుమతియాదవ్‌రెడ్డి, ఎంపిటిసి గాడిపెల్లి వెంకన్న, గ్రామ ఇంచార్జి కుందూరు యాదగిరిరెడ్డి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గూడెల్లి వెంకన్న, రైతు కోఆర్డినేటర్ లేతాకుల మాధవరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు అశ్రఫ్‌పాషా, పార్టీ ముఖ్య నాయకులు పరుపాటి రవీందర్‌రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, గూడెల్లి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలకు పోడు భూములు ఒక్కటే సమస్య కాదు

**-అనేక సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీలు ఒక్క పోడు భూమి సమస్యలే కాకుండా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వివిధ పార్టీలు ఆదివాసీ గ్రామాలలో తిరుగుతూ ఒక్క భూమి సమస్యపైనే మాట్లాడుతున్నారని, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పాండ్రు హేమసుందర్, జిల్లా అధ్యక్షుడు తెల్లం నర్సింహారావులు అన్నారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో ఏఎస్‌పీ మండల కార్యకర్తల సమావేశం సోందె మల్లుదొర అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ .. ఆదివాసీ ప్రాంతాలలో గిరిజనేతర పార్టీలు ఆదివాసీల మెప్పుకోసం పోడు సమస్యల ఒక్కటే లేవనెత్తుతున్నారని, ఆదివాసీలకు అనుగుణంగా ఉన్నా 1/70 చట్టం 28 జీవోల గురించి, ఆదివాసీ హక్కుల గురించి వాటి అమలు కోసం ఏ ఒక్క పార్టీ మాట్లాడడం లేదని వారు దుయ్యబట్టారు. ఆదివాసీ ప్రాంతంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూపా సీతయ్య, మండల అధ్యక్షుడు కుర్సం రవి, వాసం రమేష్, రాంబాబు, వినయ్‌బాబు, రాంమూర్తి, వెంకన్న, వీరభద్రం, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత పోటీ పరీక్షల పుస్తకాల పంపిణీ

**-నిరుపేదలకు సేవ చేయడానికి ఫౌండేషన్ స్థాపించాం**

**-వ్యవస్థాపకుడు పులి దేవేందర్**

చిట్యాల, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

మండలంలోని జూకల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసి, పాలిటెక్నిక్ ప్రిపేర్ అవుతున్న నిరుపేద మెరిట్ విద్యార్థులకు బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత పోటీ పరీక్షల పుస్తకాలను పాఠశాలను ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు మారం స్వరూప ద్వారా అందించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పులి దేవేందర్ తెలిపారు. ప్రధానంగా బెస్ట్ ప్రెండ్స్ ఫౌండేషన్ 'విద్య వైద్యం' నిరుపేద కుటుంబాలకి అధికంగా చేయూత ఇవ్వడం జరగుతుందని దేవేందర్ తెలిపారు. ఇందుకోసం ఫౌండేషన్ సభ్యులు ప్రతి నెల తమకి తోచిన సహాయం అందిస్తున్నారని చెప్పారు. ఈఫౌండేషన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా సభ్యులు ఉన్నారని పాఠశాల ఉపాధ్యాయులు ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు మారం స్వరూప తెలిపారు. భవిష్యత్‌లో నిరుపేద విద్యార్థుల కోసం మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తామని అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఓ.చంద్రశేఖర్ మాట్లాడుతూ..విద్యార్థులు ఉత్తమ ప్రతిభ సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి భవిష్యత్‌లో స్థిరపడి మీలాంటి పేద విద్యార్థులకు సేవ చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి దావు వినోద, జడ్పీటీసీ గొర్రె సాగర్, సర్పంచ్ పుట్టపాక మహేందర్, ఎంపిటీసీ జంబుల తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయులు రాధిక, మమత, స్వరూప. వీణావాణీ, మాధవి, రంజిత్, రఫీ,యోగానంద, చారి, సాంబారాజులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్లీనరీలో తూర్పు ఎమ్మెల్యే మార్క్

**- సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న ఓరుగల్లు ప్లీనరి వేదిక**

**- పసందైన వంటకాలతో రేపటి ప్లీనరికి స్టాల్స్ ఏర్పాటు**

**- ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే**

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో కనీవిని ఎరుగని రీతిలో పెద్ద ఎత్తున బిఆర్‌ఎస్ పార్టీ ప్లీనరి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే వేదిక, లైటింగ్స్, ప్రాంగణంలో టెంట్స్, భోజన శాల, ఇతర ఏర్పాట్లు పూర్తి కావస్తుండగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వారి బృందం సోమవారం దగ్గరుండి ఏర్పాట్లను పరిశీలించారు.




# ముందు చూపు లేక.. మొదటికి మోసం..

## - మొక్కలు నాటడంలో అవగాహన రాహిత్యం





ఇల్లెందు, ప్రభాతవార్త : హరితహారం పేరుతో ఇల్లెందు పట్టణంలో నాటిన మొక్కలు ఇప్పుడు ఏపుగా పెరిగినా ఉపయోగం లేకుండా పోయింది. అవగాహనా రాహిత్యంతో నిలువెత్తు చెట్లను నేలకూల్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇల్లెందు పట్టణాన్ని సుందరీకరణగా తీర్చి దిద్దాలన్న పాలక వర్గం లక్ష్యం నీరుకారిందనే చెప్పొచ్చు. మహబూబాబాద్ రోడ్డు డీఎస్‌పి కార్యాలయం మొదలు కొని గోవింద్‌సెంటర్, బస్టాండ్ సెంటర్, బుగ్గవాగు, పాతబస్టాండ్, జగదాంబ సెంటర్, ప్రధాన ఆస్పత్రి, జేకే కాలనీ వరకు రహదారికి ఇరుపక్కల పెద్ద మొత్తంలో మొక్కలు నాటారు. అవి నాటే సమసయంలోనే అనేక మంది అనేక సూచనలు చేసినా సుందరీకరణ పేరుతో తీర్చి దిద్దేందుకు వేసిన మొక్కలన్నీ, ఇప్పుడు ఏపుగా పెరిగి నీడనిచ్చే సమయంలో వాటి ఆయుస్సు తీరిందనే చెప్పొచ్చు. రహదారికి డివైడర్ ఉండటంతో ఎటువైపుకు అటు విద్యుత్తు లైన్లు తీశారు. అప్పుడు నాటిన మొక్కలన్నీ ఆ విద్యుత్తు తీగల మధ్యలోనే నాటడంతో ఇప్పుడు ఏపుగా ఎదిగి విద్యుత్తు తీగలకు అల్లుకు పోయి, నిత్యం విద్యుత్తు అంతరాయం కలిగిస్తున్నాయి. దీనితో దిక్కుతోచని స్థితిలో పాలకవర్గం, మున్సిపాలిటీ అధికారులు ఎదిగిన చెట్లకు గొడ్డలి వేటు పెట్టారు. దీనితో ఇప్పటి వరకు అందంగా కనిపిస్తున్న పచ్చదనం మొత్తం మోటుబారి కనిపిస్తుంది. దీనితో పట్టణ వాసులు వివిధ రకాలుగా వ్యాఖ్యానిస్తున్నారు. మొక్కలు నాటిన సమయంలో ఏ చిన్న మొక్క విరిగినా, నష్టం జరిగినా, ఆయా దుకాణాల యజమానులకు జరిమానాలు విధించారు. విధించిన జరిమానాను ముక్కుపిండి వసూలుకు పూనుకున్నారు. అప్పుడు అలా చేశారు. ఇప్పుడు నరికేస్తున్నారు. వీరికి ఎవరు జరిమానా విధించాలంటూ వ్యాఖ్యానిస్తున్నారు. ముందుచూపు లేకుంటే ఇలా ఉంటుంది అంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. డివైడర్ మధ్యలో నాటినవి కూడా ఉపయోగం లేని మొక్కలు వేయడంతో వాటిని కూడా తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడనుంది. ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేసిన వేసినవి ఇలా వృధాగా పోవాల్సిన పరిస్థితి ఏర్పడతది అనుకోలేదంటూ అంటున్నారు.

# ఇల్లెందులో వీవోఏల నిరసన ప్రదర్శన



ఇల్లెందు, ప్రభాతవార్త : ఐకేపీ వీవోఏల సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా సోమవారం ఇల్లెందులో నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక జగదాంబ సెంటర్ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం సమ్మెను యధావిధిగా తహసిల్దార్ కార్యాలయం ముందు కొనసాగించారు. ఈ సమ్మె చేయడానికి ప్రభుత్వమే కారణమని, సమస్యలు పరిష్కరించాలని, ఇప్పటి వరకు అలధికారులు, ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గుచేటని నాయకులు విమర్శించారు. ప్రభుత్వం వీవోఏలకు ఇచ్చిన హామీలు అమలు చేయక పోగా, పని భారం విపరీతంగా పెంచిందని, ఆన్లైన్లో రిపోర్టులు, ఆప్‌లైన్ మీటింగ్‌లు, ప్రభుత్వ సర్వేలు, అనేక పనులు చేస్తూ ప్రజలకు బ్యాంకులకు మధ్య వారధిగా ఉంటూ రూ.కోట్లు ప్రజలకు బ్యాంకుల నుంచి ఇప్పిస్తూ తిరిగి రికవరీ చేయిస్తున్నప్పటికీ ప్రభుత్వం గుర్తించట్లేదని ఇంత కష్టపడి పని చేస్తున్న తమకు వేతనాలు పెంచేందుకు ప్రభుత్వానికి చేతులు రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐకేపీ వీవోఏలు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థను సెర్ఫ్‌ను గుర్తింపు వచ్చేలాగా ముందంజలో ఉంచింది వీవోఏలేనని అన్నారు. వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని, గుర్తింపు కార్డులు ఇవనఆవలని, ఐడీ కార్డులు డ్రెస్‌లు ఇవ్వాలని, ఆన్లైన్ రిపోర్టులు చేయమని గ్రేడింగ్ పద్ధతిని రద్దు చేయాలని వేతనాలను సొంత ఎకౌంట్లో వేయాలని, అభయ హస్తం, డబ్బులు పొదుపు సంఘాలకు ఇవ్వాలని, అర్హులైన వీవోఏలను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ, నవ్య, మోతీలాల్, పాపారావు, వసంతరావు, లీలావతి, ప్రమీల, వసంత, లత, సుల్తానా, అరుణ, రజిత, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడంలో అవగాహన రాహిత్యం..: ముద్రగడ




ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : హరితహారంలో తమ గొప్పలు చెప్పుకోవడానికి ఇల్లెందు పట్టణంలోని రహదారుల వెంట మొక్కలు నాటి అవి ఏపుగా పెరగడంతో విద్యుత్తు తీగలు తగులుతున్నాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ముద్రగడ వంశీ విమర్శించారు. ఇల్లెందులో సోమవారం ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడంలో అవగాహన రాహిత్యంతో ఉపయోగం లేకుండా పోయిందన్నారు. రహదారికి ఇరుపక్కల విద్యుత్తు తీగలు ఉన్నాయని తెలిసి కూడా వాటి కిందనే మొక్కలు నాటారని, ఇప్పుడు అవి ఏపుగా ఎదగడంతో విద్యుత్తు అంతరాయం ఏర్పడటంతో మళ్లీ వాటిని నరకడం మొదలు పెట్టారని అన్నారు. అత్యుత్సాహంతో కొనో కార్పస్ మొక్కలు నాటారని, పర్యావరణ శాస్త్రవేత్తలు కోనో కార్పస్ మొక్కల వల్ల అనారోగ్య ఇబ్బందులు ఏర్పడతాయని హెచ్చరిక చేయడంతో రాష్ట్రం మొత్తం వాటిని నరికి వేస్తున్నా, ఇల్లెందులో మాత్రం అలానే ఉంచారని, వాటిని వెంటనే తొలగించాలని వంశీ డిమాండ్ చేశారు. మండుటెండలో కూడా ఈ చెట్ల నుంచి మంచు తుప్పర్ల వలే ఒక రసాయనక పదార్థం పడుతుందని, ఇది అత్యంత ప్రమాదరకమని విషయాన్ని గమనంలోకి తీసుకొని మున్సిపల్ అధికారులు, పాలకవర్గ సభ్యులు యుద్ధ ప్రాతిపదికన తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్తు స్తంభాలకు చెట్టు కొమ్మలు అల్లుకు పోయి కరెంట్ తీగలు తగిలి ఇళ్లలోని ఏసీలు, ఫ్యాన్లు, ఇతర విద్యుత్తు సామాగ్రి కాలిపోతున్నాయని, చిరువ్యాపురుల కూడా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కలు విరిగాయని వ్యాపారులకు రూ.వేలలో జరిమానాలు విధించారని, ఇప్పుడు వారే నరుకుతున్నందున వారికి ఎంత జరిమానా విధించాలని ప్రశ్నించారు. ప్రాణాంతకరమైన చెట్ల నుంచి ప్రజల్ని కాపాడాలని, మొదటి స్థానం సంపాధించడం కాదని, ప్రభుత్వ స్థలాల్లో మున్సిపాలిటీ స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్స్‌లు కట్టడం ద్వారా నెంబర్ వన్ కాదని, ప్రజలకు జీవనోపాది కోసం వనరులు సృషించాలే కానీ, మున్సిపాలిటీకి ఆదాయ వనరులు కల్పించడం కాదని వంశీ స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలకు దిండిగాలకు ఆహ్వానం

ఇల్లెందు, ప్రభాతవార్త : భారత రాష్ట్ర సమితి 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 27న హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పరిమిత సంఖ్యలో నిర్వహిస్తున్న ఆవిర్భావ ఉత్సవాలకు బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు, ఉమ్మడి జిల్లా మాజి అధ్యక్షుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్‌కు రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి నుంచి ఆహ్వానం అందింది. రాష్ట్ర సాధన కోసం ఆవిర్భవించి 22 వసంతాలు పూర్తి చేసుకొని 23వ వసంతంలోకి అడుగు పెడుతున్న తరుణంలో ఆయనకు ఆహ్వానం అందడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ నాయకతనంలో 14 ఏళ్ల ఉద్యమలో 9 ఏళ్ల పుంతలు తొక్కిస్తూ కేసీఆర్ నాయకత్వంలో 22 ఏళ్లపాటు పనిచేశామన్నారు. 2001 నుంచి ఇప్పటి వరకు ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన తనకు ఆవిర్భావ వేడుకలకు ఆహ్వానం పంపడం పట్ల దిండిగాల రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన సీఐని కలిసిన బీఆర్ఎస్ నేతలు



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన టి.కరుణాకర్‌ను ఇల్లెందు పోలీస్‌స్టేషన్లో పట్టణ బీఆర్ఎస్ నేతలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఇల్లెందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పెండ్యాల హరికృష్ణ, పర్రె శ్రీను, మండల ఇన్‌ఛార్జి యలమద్ది రవి, పట్ణ ఉపాధ్యక్షుడు పాషా, 11వ వార్డు కౌన్సిలర్ జేకే శ్రీనివాస్, ఇందిరానగర్ పంచాయతీ వార్డు కౌన్సిలర్ నీలం రాజశేఖర్, పట్టణ ప్రచార కార్యదర్శి సత్తాల హరికృష్ణ ఉన్నారు.

## ముస్లిం రిజర్వేషన్ రద్దు చేస్తామనడం సిగ్గుచేటు

### - తన్జీమ్-ఎ-ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి నజీర్ అహ్మద్



ఇల్లెందు, ప్రభాతవార్త : ముస్లింల రిజర్వేషన్ తొలగిస్తామని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన చేవెళ్ల విజయ సంకల్ప సభలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన కీలక వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధ తన్జీమ్-ఎ-ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ తెలిపారు. ఇల్లెందులోని విఠల్‌రావు భవన్‌లో పట్టణ కార్యదర్శి శంషుద్దీన్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశ:లో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినట్లయితే రాష్ట్రంలో కొనసాగుతున్న విద్యా ఉద్యోగాలలో ముస్లింల రిజర్వేషన్ తొలగిస్తామని బహిరంగ సభలో మాట్లాడటం బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి మాటలు అనడం సిగ్గుచేటని విమర్శించారు. భారతదేశంలో పుట్టిన ముస్లింలకు బతికే స్వేచ్ఛ లేదా, తమని ఇతర దేశాల నుంచి బతకడానికి వచ్చినట్లుగా గ్రహించడం బీజేపీ పార్టీ చేస్తున్న పెద్ద పొరపాటనాన్నరు. దేశంలో బ్రిటిష్ సామ్రాజ్య వాదుల చెరనుంచి భరతమాత దాస్యశుంఖలాలను చేదించడం కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో ముస్లింల పాత్ర మరువలేనిదని తెలిపారు. అష్ఫలుల్లాఖాన్, షోయబుల్లాఖాన్, షేక్ బందగి ఇంకా అనేక మంది వేలల్లో ముస్లింలు స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న భారతదేశంలో నివసిస్తున్న ముస్లింల గురించి అమిత్‌షా ప్రతీసారి ముస్లింలకు వ్యతిరేకంగా మాట్లాడటం బాబా సాహెబ్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగంపై ప్రమాణం చేసిన అమిత్‌షా ముస్లింలను అవమానపరచడమే అని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో యాకూబ్, వళి, రియాజ్, అహ్మద్, ఖాసీం, పాషా, అమీర్, హుస్సేన్, అన్వర్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

మరిపెడ, ఏప్రిల్24, ప్రభాతవార్త

జూనియర్‌పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు జక్కుల నరేష్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సంఘం మండల అధ్యక్షుడు దొంతు లెనిన్ ఆధ్వర్యంలో ఎంపిడివోకు వినతిపత్రం అందజేశారు. మరిపెడ పోలీస్‌స్టేషన్‌లో సమ్మె నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నాలుగు సంవత్సరాలుగా ప్రొహిబిషన్ పిరియడ్ ముగిసినా పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించకపోవడం బాధాకరం అన్నారు. చాలీచాలని వెతనాలతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వెంటనే ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రామోజి, సుమ, దశరథ్, అశోక్, లత, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# మే 5న ఛలో భద్రాచలంలోఆదివాసీ గిరిజన సంఘ రాష్ట్ర మహాసభలు

## విజయవంతం చేయాలని సిపిఎం పిలుపు

*దమ్మపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:*

మే 5వ తేదీన భద్రాచలం పట్టణంలో జరిగే ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె పుల్లయ్య పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో యండ్రాతి అప్పారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ బహిరంగ సభకు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర గిరిజన సంఘం నాయకులు మిడియం బాబూరావు





పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సభలో రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యల పరిష్కారం కోసం చర్చించి పోరాటాల కార్యాచరణను ఖరారు చేయడం జరుగుతుందన్నారు. కేంద్రహోంమంత్రి అమిత్‌షా ముస్లిం రిజర్వేషన్‌లు రద్దు చేయాలని అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డా లక్ష్మినారాయణ, పిల్లి నాయుడు, కేశవరావు, కొప్పుల శ్రీనివాసరావు, పెనుబల్లి నానారావు, కాంతారావు, నాగేశ్వరరావు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం తరలిన కాంగ్రెస్ శ్రేణులు




*వైరా, ఏప్రిల్24,ప్రభాతవార్త:*

టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు ఆధ్వర్యంలో భారీగా కదిలిన వైరా కాంగ్రేస్ క్యాడర్, వైరా ఖమ్మంలో చేపట్టిన రేవంత్‌రెడ్డి నిరుద్యోగ నిరసన ర్యాలీకి వైరా నుండి టిపిసిసి కట్ల రంగారావు ఆధ్వరనయంలో నిరుద్యోగ యువత, కాంగ్రేసన పార్టీ కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు వైరా నుండి వెళ్లిన వారిలో కాంగ్రేస్ నాయకులు కట్ల సంతోస్, కట్ల నాగరాజు, గుడి మల్ల రత్తయ్య, పానెం భాస్కర్, గుత్తికొండ వీరబాబు, అబ్బూరి కాంతయ్య, రేచర్ల పుల్లయ్య, కంభంపాటి సత్యనారాయణ, యామాల కిరణ్, పాగోలు హమరీష్, కట్ల సాయికిరణ్, సురేష్ పాల్గొన్నారు.

## కుట్టుమిషన్ వితరణ

*వైరా, ఏప్రిల్24,ప్రభాతవార్త:*

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో లయన్ వుండ్రు శ్యామ్‌బాబు, వరలక్ష్మి కూతురు అక్షర శిరి పుట్టినరోజు సందర్భంగా వైరాకి చెందిన మహిళ వి.శ్రావణికి కుట్టుమిషన్ అందించారు. ఈ కార్యక్రమంలో పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ క్లబ్ సభ్యులు ఇలా ప్రతిఒక్కరూ పుట్టినరోజు పేదలకి సర్వీస్ చేయడం అభినందనీయం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, క్లబ్ సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, క్లబ్ ట్రెజరర్ గంగవరపు కిషన్, వుండ్రు వరలక్ష్మి, వుయ్యూరు రామకృష్ణ, కె.గోపి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావుకు మదన్‌లాల్ స్వాగతం

*వైరా, ఏప్రిల్24,ప్రభాతవార్త:*



ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి తన్నీరు హరీష్‌రావుకు వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలి కారు. అనంతరం మంత్రి అజయ్‌కుమార్, ఎంపి నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు మద్దిరాజు రవిచంద్ర, పార్థసారధిరెడ్డిలను మదన్‌లాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం ఉన్నారు.

## పురుగు మందు త్రాగి ఆటోడ్రైవర్ మృతి

*వైరా, ఏప్రిల్24,ప్రభాతవార్త:*

వైరా మండలం విప్పలమడక గ్రామంలో కుటుంబ ఆర్థిక సమస్యలు తాళలేక ముత్తమాల బెంజి(35) అనే ఆటోడ్రైవర్ పురుగు మందు త్రాగి ఆత్మహత్య యత్నం చేసుకున్నారు. గత మూడు రోజులుగా ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## పశు గర్భకోశ వ్యాధుల శిక్ష శిబిరం విజయవంతం

*వైరా, ఏప్రిల్24,ప్రభాతవార్త:* నారపనేనిపల్లి గ్రామంలో పశు గర్భకోశిక వ్యాధులు వేయించారు. కార్యనిర్వహణాధికారి కె.కిషోర్ నిర్ధారిక విరామం ద్వారా కృత్రిమ గర్భం ధరల గురించి రైతులకు వివరించారు. మండల పశువైద్యాధికారి రాజేష్ మాట్లాడుతూ వేసవి నుండి పశువులు రక్షణ, వేసవిలో గేదెలను ఎండుకఉ తెచ్చే పద్ధతులను తెలియజేశారు.

## 27న చిలకలగండి ఆలయం వద్ద వేలంపాట

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:*

ఈనెల 27వ తేదీన మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో 5 షెడ్లకు సంబంధించిన వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అదికారి ఓ ప్రకటనలో తెలిపారు. అమ్మవారి దేవస్థానము నందు 5 షెడ్లు అద్దె ప్రాతిపదికన రెండు సంవత్సరములకు అనగా ది.01.05.2023 నుండి 30.04.2025 వరకూ గాను వేలంపాట జరుగుతుందని ఆసక్తి గల వారు 27వ తేదీ గురువారం మద్యాహ్నం 2గంటలకు ఆలయ సన్నిధిలో జరిగే వేలంపాటకు హాజరు కావాలని కోరారు.

## తిరుమలకుంటలో గిరిజనుల భూమి పండుగ



*అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని తిరుమలకుంట కాలనీలో ఆదివాసీ గిరిజనుల భూమి పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ గిరిజనుల రైతులకు చాలా ముఖ్యమైన ఈ భూమి పండుగను వారి యొక్క ఆచార వ్యవహారాలను బట్టి నిర్వహిస్తూ వస్తుంటారు. పండుగ చేసిన తరువాతనే విత్తనాలను భూమిలో నాటడం జరుగుతుంది. ఈ క్రమంలో ఆదివాసీ రైతులు నాగలి కట్టి నవ ధాన్యాలు పెట్టి పూజలు చేశారు. ఈ పండుగలో ఆదివాసీ పెద్దలు, పిల్లలు అందరూ పాల్గొని ఆటపాటలతో సంతోషంగా నిర్వహించుకున్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సుపాస్ మేళా

*వైరా, ఏప్రిల్24,ప్రభాతవార్త:*

మండలంలోని అన్ని గ్రామాల, వైరా మున్సిపాలిటీలో గల దివ్యాంగులకు ఈ నెల26న వైరా ఆర్‌టిసి బస్టాండ్ నందు వైరా లయన్స్‌క్లబ్ వారి ఆర్థిక సహాయంతో అర్హులైన దివ్యాంగులందరికీ మధిర డిపో వారిచే ఉచిత బస్‌పాస్ మేళా నిర్వహించబడునని డిపో మేనేజర్ ఎస్.దేవదానం తెలిపారు. వికలాంగుల బస్‌పాస్‌లకు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లో 50% రాయితీ ఉంటుందని, ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్‌కార్డ్, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో తీసుకొని ఉదయం 8.30 గంటలకు వైరా బస్టాండ్‌కు రావాలని తెలియజేశారు.

## వృద్ధురాలి మెడలో గొలుసు లాక్కెళ్లిన చైన్ స్నాచర్

*వైరా, ఏప్రి్24,ప్రభాతవార్త:*



వైరా పాత బస్టాండ్ సెంటర్ కాంగ్రేస్ కార్యాలయం ప్రక్కన కిరాణా షాపులో వజినేపల్లి గృహ లక్ష్మి అనే వృద్ధురాలిపై చైన్ స్నాచర్ దాడి చేసి మెడలో గొలుసు లాక్కెళ్లాడు. దీని విలువ రూ.2లక్షలు ఉంటుంద అంచనా. బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.




## ముస్లిం రిజర్వేషన్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను ఖండన



*దమ్మపేట, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:*

చేవెళ్ళలో జరిగిన బిజెపి బహిరంగ సభలో ముస్లిం రిజర్వేషన్‌లపై బిజెపి నాయకులు అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను దమ్మపేట మండల ముస్లిం నాయకులు తీవ్రంగా ఖండించారు. సోమవారం దమ్మపేటలో సిపిఐ అనుబంధ సంఘం ఇన్సాఫ్ కమిటి, ముస్లిం మైనార్టీ సంచార సంఘం నాయకులు సమావేశమై మాట్లాడుతూ హిందు ముస్లింలు భాయి భాయిగా పిలవబడే హిందుస్తాన్‌లో మతకలహాలు చేసే వ్యాఖ్యలు అమిత్‌షా చేయడం బాధాకరమని అన్నారు. స్వాతంత్ర్య దేశంలో అందరూ జీవించే హక్కు ఉందని, స్వాతంత్ర్య ఉద్యమంలో అసువులు బాసిన ముస్లిం పెద్దల త్యాగాన్ని కూడా ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. మేము కూడా ఇక్కడే పుట్టాం ఇక్కడే చస్తాం ఇక్కడ ఎవరి మతాలను వారు గౌరవించుకుంటూ బ్రతుకుతుంటే ఇటువంటి వ్యాఖ్యలు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తలెఇపారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటి అధ్యక్షులు షేక్ దస్తగిరి, మైనార్టీ సంచార సంఘం అధ్యక్షులు షేక్ అబ్దుల్ గౌస్, షేక్ గోరె, ఫెరోజ్, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

## 28 నుండి కార్యదర్శుల నిరవధిక సమ్మె



*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:*

రాష్ట్ర సంఘం పిలుపు మేరు ఈనెల 28వ తేదీ నుండి మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె చేయనున్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో అధికారులకు సమ్మె నోటీస్‌ను అందజేశారు. తాము రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నాలుగు సంవత్సరాల ప్రొజేషనరీ గడువు పూర్తి అయినప్పటికి మా యొక్క రెగ్యులరైజేషన్ గురి ంచి ఎటువంటి ఉత్తర్వులు ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. కావున డిమాండ్‌ల సాధనకై తాము నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు.

## నిరుద్యోగ నిరసన ర్యాలీకి



## బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:*

తెలంగాణ నిరుద్యోగుల తరపున కాంగ్రెస్ పార్టీ ఖమ్మంలో తలపెట్టిన నిరుద్యోగ నిరసన ర్యాలీకి సోమవారం అశ్వారావుపేట మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్ళారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జేష్ట సత్యనారాయణ చౌదరి ఆధ్వర్యంలో మండల నుండి ప్రత్యేక వాహనాల్లో ర్యాలీకి బయలు దేరి వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ పేపర్ లీకేజీలు, ఉద్యోగ నియామాకాల్లో ప్రభుత్వ నిర్లక్ష్యం, విద్యార్థి వ్యతిరేక విధానాలు తదితర అంశాలపై నిరుద్యోగల ర్యాలీలో

# సాయిబాబా ఆలయంలో ముగిసిన 24వ వార్షికోత్సవ వేడుకలు

## -ఘనంగా పూర్ణాహుతి





కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 24

కారేపల్లిలోగల సాయిబాబా మందిరంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న 24వ వార్షికోత్సవ వేడుకలు పూర్ణాహుతితో సోమవారం ముగిసాయి. ఉదయం 5 గంటలకు కాకడ హారతితో ప్రారంభమై మూల మంత్ర హోమాలు నిర్వహించటంతోపాటు వేద పండితులచే పూర్ణాహుతి, మండప ఉద్వాసన, ఆశీర్వచనాలు నిర్వహించారు. ఆలయ పూజారి సాయిశర్మ పర్యవేక్షణలో గుండు రామచంద్రమూర్తి, సురేష్ శర్మ, నానిశర్మల ఆధ్వర్యంలో పురోహితులు ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ శిఖరాభిషేకం చేయడం, నీరాజన మంత్ర పుష్పాలతో తీర్ద ప్రసాదాలు భక్తులకు ఇవ్వడంతో కాగా సాయిబాబా భక్తమండలి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ నేత తోటకూరి పిచ్చయ్య ప్రారంభించారు. కాగా గుడి అబివృద్దికి తమ వంతు సహకారం అందిస్తున్న తోటకూరి పిచ్చయ్య దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి సాయిబాబా జ్ఞాపికను అందజేసారు ఆలయ కార్యక్రమాల్లో ఎల్లపుడూ సహకరిస్తానని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జరిగే కార్యక్రమాలకు తన సహకారం ఎల్లపుడూ ఉంటుందని సన్మాన గ్రహీత పిచ్చయ్య తెలిపారు ఆలయ నిర్మాణంలో ఏ విధంగా కృషి చేసామో అదే విధంగా భక్తుల మనోబావాలకు అనుగుణంగా సాయిబాబా మందిరాన్ని తీర్చి దిద్దుతామని చెప్పారు ఈ కార్యక్రమాలలో భక్తమండలి సబ్యులు ఇందుర్తి సురేందర్‌రెడ్డి, యర్రా నరసింహారావు గుప్తా, సురేందర్ మణియార , బుచ్చిబాబు, పిల్లి వెంకటేశ్వర్లు, ముక్కా సీతారాములు, జంగం వెంకటేశ్వర్లుతో పాటు పలువురు ఉత్సవాలను నిర్విఘ్నంగా జరిపేందుకు తమ సహకారం అందజేసారు.

# భారీ నష్టాన్ని మిగిల్చిన వడగండ్ల వాన

## -విద్యుత్ శాఖకు భారీ నష్టం -నేలకూలిన వృక్షాలు

కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 24

సింగరేణి మండలంలో వడగండ్ల వాన ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి విపరీతమైన నష్టం వాటిల్లింది. కారేపల్లితో పాటు అనేక గ్రామాలలో రహదారుల ప్రక్కన, చెట్లు పడిపోవడంతోపాటు రేకుల షెడ్లు లేచిపోయి పలువురు నిరాశ్రయులయ్యారు. ప్రధానంగా కారేపల్లిలో సుడులు తిరిగిన గాలి, వడగండ్లుతో రహదారి మార్గాల్లో బారీ చెట్లు నేలకొరిగాయి. సింగరేణి పంచాయతీలో బస్టాండ్ సెంటర్ నుండి రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో చెట్టు పడిపోవడంతో విద్యుత్ తీగలు తెగిపోయి రహదారికి అడ్డంగా పడ్డాయి. రైల్వే స్టేషన్ వద్ద పెద్ద చెట్టు విరిగి పడటంతో పూర్తిగా విద్యుత్



సరఫరా నిలిచిపోయింది సోమవారం సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా పునరుద్దరించబడలేదు. ఇకపోతే పేరుపల్లిలో పలు విద్యుత్ స్తంబాలు పడిపోవడంతో పాటు చెట్లు నేలకు ఒరిగడంతో రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. మండలం మొత్తం మీద భారీ వర్షం ప్రభావంతో అనేక ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు తీవ్ర ఆటంకం కలగడంతోపాటు విద్యుత్ స్తంబాలు నేలకొరిగి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ శాఖ సిబ్బంది రాత్రి సమయాల్లో నిరి ్వరామంగా కృషి చేయడంతో కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను పునరుద్దరించారు ఇకపోతే కారేపల్లిలో భారీ వర్షం కురవడంతో మురికినీరు రహదారిపైనే ప్రవహించింది. గతంలో తీసిన డ్రైనేజిలపై మరల పూడ్చి వేయడంతో పాటు ఆక్రమణలకు గురికావడం డ్రైనేజి సమస్య తీవ్ర రూపం దాల్చుతుంది. కాగా మాదారం గ్రామంలో 105 సంవత్సరాలు చింత చెట్టు కూకటి వెళ్లతో సహా పడిపోయింది. రైతులు వెళ్లే రహదారి మార్గాన్ని ఆటంకంగా నిలిచింది.

# మామిడి తోటలు, వరి పొలాలకు భారీ నష్టం

## -120 ఎకరాలలో రాలిపోయిన ఒడ్లు

కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 24

సింగరేణి మండలంలో ఆదివారం సాయంత్రం కురిసిన వడగండ్ల వాన వరి రైతులు, మామిడి రైతులకు బారీ నష్టాన్ని చేకూర్చాయి. మండలంలోని పలు ప్రాంతాలలో మామిడి తోటల్లో చెట్లు విరిగిపోయి గాలి దుమారానికి వేలాది మామిడికాయలు నేలరాలాయి. తీరా కోసే సమయంలో మామిడి రైతులకు జరిగిన నష్టం వర్ణనాతీతం. మాదారం గ్రామ సమీపంలో గల ఒక మామిడి తోటను కోయల భూషయ్య కౌలుకు తీసుకుని కాపలా కాస్తున్నాడు. ఈ క్రమంలో గాలి దుమారంతో మామిడి కాయలు పూర్తిగా రాలిపోవడంతో విపరీతమైన నష్టం సంభించింది. కౌలుకు తీసుకున్న భూషయ్యకు గత మూడు నెలలుగా చేసిన కష్టం నేలపాలు కావడంతో తనను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు. ఉద్యానవన శాఖ అధికారులు తనకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. కాగా పోలంపల్లి, కోటిలింగాల ప్రాంతంలో వడగండ్ల వానకు 120 ఎకరాలలో వరిపంటకు నష్టం జరిగింది. వరి బాగా ఎండటంతోపాటు గాలి, వాన రాళ్లతో పొలంలో వడ్లు రాలిపోయాయి. ఇప్పటికే వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు తమ పరిస్తితి ఏంటని ఆందోళన చెందుతున్నారు. పలు ప్రాంతాలలో



ఆలస్యంగా సాగుచేసిన మొక్కజొన్న పంట ఈదురుగాలులకు పూర్తిగా నేలకొరిగాయి. పోలంపల్లి మాజీ సర్పంచ్ ,రైతు దారావత్‌భద్రునాయక్ మాట్లాడుతూ వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని నష్టపరిహారం రూ. 30వేలు చెల్ ్లించాలన్నారు అదేవిధంగా మొక్కజొన్నలు చివరిదశలో ఉన్న తరుణంలో మిర్చి కూడా చివరిదశలో ఉన్న తరుణంలో గాలి దుమారంతో భారీ నష ్టం కలిగిందని తెలిపారు.

# రసాభాసగా మున్సిపాలిటీ పాలవకర్గం సాధారణ సమావేశం

వైరా, ఏప్రిల్24,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పాలకవర్గం సాధారణ సమావేశం రసబసగా మారింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ హాజరయ్యారు. గతంలో ఇంచార్జి కమీషనర్‌గా పనిచేసిన మున్సిపాల్ ఏఈ అనిత గైర్హాజరవడంతో పాలకవర్గ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో అవకతవకలు జరిగాయని, వాటిపై సమగ్ర విచారణ జరిపించాలని మున్సిపాల్ సమావేశాన్ని బైకాట్ చేసిన అధికార పార్టీ కౌన్సిలర్లు నిరసన వ్యక్తం చేశారు. మున్సిపాల్ కార్యాలయం ముందు ప్లేకార్డులతో



అధికార పార్టీ కౌన్సిలర్లు ప్రదర్శన చేశారు. గతంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని, గతంలో పనిచేసిన ఇంచార్జి కమీషనర్ లేకుండా తీర్మానాలు చేయమని కౌన్సిలర్లు నిరసన వ్యక్తం చేశారు. దీంతో సమావేశం అర్ధాంతరంగా వాయిదా పడటంతో ఎమ్మెల్యే రాములునాయక్ సైతం వెనుదిరిగిపోయారు. సమావేశంలో మున్సిపాలిటీలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని కౌన్సిలర్లు ఆరోపించారు. మున్సిపాల్ చైర్మన్ జైపాల్ మాట్లాడుతూ పార్టీ మారాను అనే ఉద్దేశ్యంతోనే తనపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. దళితులమైన చైర్మన్‌తో పాటు ముగ్గురు కౌన్సిలర్లను ఉద్దేశ్యపూర్వకంగా విమర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ పి.వెంకటేశ్వర్లు, పాలకపక్షం సభ్యులు పాల్గొన్నారు.





## రహదారి పనులను ప్రారంభించిన సర్పంచ్, ఎంపిటిసి

కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 24



సింగరేణి మండలం గాందీనగర్, గాదెపాడు, మధ్యగల చెరువు కట్ట రోడ్డుతోపాటు చెరువుకట్టపై రూ. 2కోట్లతో ఏర్పాటుచేయనున్న బిటి రహదారి పనులను సోమవారం ఎంపిటిసి భూక్యా సోనీ, రూప్లా, గాదెపాడు సర్పంచ్ కేలోతుస్వప్న సూర్యకుమార్, కొమ్ముగూడెం సర్పంచ్ బెజ్జా రాములు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఎన్నో స ంత్సరాలుగా ఈ మార్గానికి బిటి ఏర్పాటుచేయాలని స్థానిక ప్రజలు కోరుతున్న క్రమంలో వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ చొరవతో రోడ్డు నిర్మాణానికి రూ. 2కోట్లు నిధులు మంజూరు చేసారు ప్రతి నిత్యం చెరువుకట్ట ద్వారా వందలాది వాహనాలు, ఆటోలు ఇల్ ్లందు, ఖమ్మం వెళ్లటానికి రాకపోకలు కొనసాగిస్తుంటారు అయితే గాదెపాడు అలుగు ప్రబావంతో వరా ్షకాలంలో ఈ ప్రాంత ప్రజలు ఇబ ్బందులకు గురౌతారు పరిసి ్తతిని తెలుసుకున్న ఎంఎల్ఏ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళి రహదారి పనులకు నిధులు విడుదలయ్యేలా కృషి చేసారు ఈ సందర్భంగా ఎంపిటిసి భూక్యా సోనీ, సర్పంచ్ స్వర్ణకుమార్ ఎంఎల్ఏకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## దశదిన కర్మకు హాజరైన బిఆర్ఎస్ నేతలు



కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 24

సింగరేణి మండలం చీమలపాడులో ఇటీవల బిఆర్ఎస్ ఆత్మీయసమ్మేళనంలో జరిగిన సిలిండర్ పేలిన సంఘటనలో మృతి చెందిన మహారాష్ట్రకు చెందిన సందీప్ దశదిన కర్మకు సోమవారం హాజరై బిఆర్ఎస్ నేతలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ప్రభుత్వం బాదిత కుటుంబానికి అండగా ఉంటుందని కుటుంబానిక భరోసాగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, సర్పంచ్‌లు మాలోతు కిషోర్, బానోతు కుమార్,నాయకులు బత్తుల శ్రీనివాస . కారేపల్లి ఎస్ఐ పి రామారావు, సిపిఎం నాయకులు భూక్యా వీరభద్రం,నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్తాయి పోటీల్లో బంగారు పతకం



కారేపల్లి, ప్రభాతవార్త ఏప్రియల్ 24

సింగరేణి మండలం పేరుపల్లికి చెందిన దుగ్గినేనని బ్రాహ్మణి చౌదరి ఈనెల 22, 23లలో నల్లగొండలో జరిగిన రాష్ట్రస్థాయి ఓపెన్ టేబుల్ టెన్నిస్‌చాంపియన్‌షిప్ పోటీల్లో వ్యక్తి గత విభాగం 13 సంవత్సరాల విబాగంలో బంగారు పతకం సాధించటంతో డబుల్స్‌లో కాంస్య పతకం కైవసం చేసుకుంది. రాష్ట్ర స్తాయిలో బహుమతి పొందటం పట్ల పేరుపల్లికి చెందిన దుగ్గినేని చంద్రశేఖర్ గర్వకారణంగా ఉందని, మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. పేరుపల్లి సర్పంచ్ అజ్మీర నాగేశ్వరావు, వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, పంచాయతీ పాలక వర్గం సబ్యులు అభినందించారు.

# రూ. 13 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

హాజరైన రాష్ట్ర మంత్రులు హరీష్, పువ్వాడ

<u>**కల్లూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త**</u>

సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కృషితో మంజూరైన 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనం, జల వనరుల శాఖ సర్కిల్ కార్యాలయం నూతన భవనములను రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. సోమవారం ప్రత్యేక హెలికాప్టర్‌లో హైదరాబాద్ నుంచి వారితో పాటుగా ఎంపి నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్ధసారథిరెడ్డి, వద్దిరాజు రవి చంద్రలు కల్లూరుకు చేరుకున్నారు. తన్నీరు హరీష్‌రావుకు హెలిప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్, ఖమ్మం సిపి విష్ణు ఎస్. వారియర్ పుష్ప గుచ్చంతో, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంక ట వీరయ్య శాలువా కప్పి, సర్పంచ్ లక్కినేని



నీరజా రఘు పూలమాలతో ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ వద్ద నుంచి వారు నేరుగా పట్టణానికి పదిన్నర కోట్ల రూపాయలతో మంజూరైన 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులకు శంకుస్థాపన చేసి, భూమి పూజతో పనులు ప్రారంభించారు. ఎన్ఎస్‌పి క్రాస్ రోడ్ వద్ద రూ. 1.93 కోట్లతో నూతనంగా నిర్మిం చనున్న పర్యవేక్షక ఇంజనీర్ నీటిపారుదల శాఖ కార్యాలయ నూతన భవనానికి వారు శంకుస్థా పన చేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్



కళాశాల ఆవరణలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల ప్రకారం టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, ఎంపిపి బీరవల్లి రఘు, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం భారతదేశానికే ఆదర్శం

## - రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి హరీష్‌రావు

<u>పెనుబల్లి, ఏప్రిల్ 24, ప్రభాతవార్త</u>

తెలంగాణ రాష్ట్రం భారతదేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. పెనుబల్లి మండలంలో సోమవారం రూ. 7.50 కోట్ల నిధులతో 50 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్‌లతో కలిసి మంత్రి తన్నీరు హరీష్‌రావు





శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ గత పాలకులు కాంగ్రెస్, టిడిపి పాలనలో జిల్లాకు ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజి కూడా తేలేదని, గతంలో రాష్ట్రం మొత్తం 2,950 మాత్రమే మెడికల్ సీట్లు ఉండేవని, రాష్ట్రంలో మెడికల్ సీట్లు లేని వాళ్ళు విదేశాలు, ఇతర రాష్ట్రాలలో మెడికల్ విద్యను అభ్యసించారని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పుడు తెలంగాణలో 2022-2023 సంవత్సరంలో నూతనంగా 17 మెడికల్ కాలేజిలను ప్రారంభించిన ఘనత తెలంగాణకే దక్కిందన్నారు. అందులో భాగంగా ఖమ్మంలో నూతన మెడికల్ కాలేజి ప్రారంభించడం జరుగుతుందని, ఈ ఏడాది 100 మంది మెడికల్ విద్యార్థులకు విద్యనభ్యసించే అవకాశం ఉందన్నారు. మారుమూల జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెంలో సైతం మెడికల్ కాలేజి ఏర్పాటు చేశామని, తద్వారా ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో 8 వేల మంది మెడికల్ విద్యార్థులు ఎంబిబిఎస్ విద్యను అభ్యసించవచ్చన్నారు. రానున్న మూడు నెలల్లో సత్తుపల్లి ప్రాంతానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా వ్యవసాయానికి నీళ్ళు అందుతాయన్నారు. తద్వారా ఈ ప్రాంత రైతులు ఏడాదికి రెండు పంటలు పుష్కలంగా పండించుకోవచ్చని ఆయన అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి, మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజలతో ఆడుకుంటుందని, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చేసి కేంద్ర మంత్రులే స్వయంగా అవార్డులు ఇస్తుంటే కొంత మంది నాయకులు ఢిల్లీలో అవార్డులు ఇచ్చి, గల్లీలో అసందర్భ ప్రేలాపనలు మాట్లాడుతున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. సత్తుపల్లిలో రూ. 36 కోట్లతో 100 పడకల ఆసుపత్రి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. తెలంగాణలో ప్రతి ఇంటా కేసీఆర్ ప్రభుత్వం, కేసీఆర్ ఉన్నారని అందుకు నిదర్శనమే దళిత బంధు, కళ్యాణలక్ష్మి, రైతుబంధు, రైతు భీమా, కేసీఆర్ కిట్లు, గృహ లక్ష్మి తదితర సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వానికే ఆ ఘనత దక్కుతుందన్నారు. తెలంగాణలో ఉన్న పథకాలను కేంద్రం కాపీ కొట్టి పేర్లు మార్చి అమలుజరుపుతుందని హేళన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, డాక్టర్ బండి పార్ధసారథిరెడ్డి, ఎమ్మెల్సి తాతా మధు, కార్పోరేషన్ చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్, ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ, పెనుబల్లి తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఓ మహాలక్ష్మి, ఎంపిపి లక్కినేని అలేఖ్య, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, సర్పంచ్‌లు భూక్య పంతులి, తేజావత్ తావూ నాయక్, ఎంపిటిసి వంగా ఝాన్సీ గౌడ్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావులతో పాటు పలువురు జిల్లా, మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి గారు మా సమస్యను పరిష్కరించండి



<u>పెనుబల్లి రూరల్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:</u>

పెనుబల్లి ఏరియా ఆస్పత్రిలో రూ. 7. 50 కోట్లతో నూతన భవన నిర్మాణ శంకుస్థాపనకార్యక్రమానికి ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీశ్‌రావు సోమవారం హాజరైనారు. కార్యక్రమం అనంతరం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను అందజేయడం జరిగింది. మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్‌లలో టీచర్లగా విధుల నిర్వహిస్తున్న మాక ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రస్తుత వేతనం రూ. 13 వేలు ఉందని, నిత్యవసర సరుకుల ధరలు పెరగడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. రిటైర్డు అయిన అంగన్‌వాడీ టీచర్లకు రూ. 5 లక్షలు నగదుతో పాటు ప్రతి నెల రూ. 5 వేలు పెన్షన్ ఇవ్వాలని, విధులు నిర్వహిస్తూ మృతి చెందిన అంగన్‌వాడీ టీచర్లకు, హెల్పర్లకు దహన సంస్కారాలకు రూ. 20 వేలు ఆర్థిక సాయం చేయాలని, వేసవి సెలవులు నెల రోజులు ప్రకటించాలని కోరారు. ఓటర్ నమోదు కార్యక్రమం అధనపు భారంగా ఉందని, సాంకేతిక లోపం వల్ల ఇబ్బందులు పడుతున్నామని, పని ఒత్తిడిని తగ్గించి ఉపశమనం కల్పించాలని ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావును కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం. కృష్ణ కుమారి, శ్రీలత, లూర్థమ్మ, రాధిక, అంగన్‌వాడీ హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు ప్రారంభించిన సర్పంచ్



<u>తల్లాడ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త</u>


మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనులను సర్పంచ్ మారెళ్ళ మమత సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె పొలుగు, పార చేతబట్టి కూలీలను చైతన్యపరిచారు. ప్రభుత్వం నిర్ణయించిన రేటు అనుకూలంగా రావాలంటే కూలీలు కష్టపడి పనిచేయాలని కోరారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని, పని ప్రదేశాల్లో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉన్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి. వేణు, ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్, సిబ్బంది రమేష్, ఆంథోని తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సమస్యలు ఉన్న విద్యా వాలంటరీకి రూ. 50 వేల వేతనం అందజేత


## - సొసైటీ చైర్మన్‌ను సత్కరించిన విద్యార్థినీ విద్యార్థులు

<u>తల్లాడ, ఏప్రిల్ 24, ప్రభాతవార్త</u>

ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా విద్యపై ఉన్న అభిమానంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వాలంటరీకి పది నెలల వేతనం రూ. 50 వేలు సోమవారం అందజేశారు. కుర్నవల్లి సొసైటి చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి తన కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తుండగా అక్కడ ప్రభుత్వ ఉపాధ్యాయుల కొరత ఉండటంతో తన కుమార్తె కూడా అక్కడే చదువుకుంటున్న నేపథ్యంలో తన ఆర్థిక సమస్యలను అధిగమించి, తన లాంటి పేద విద్యార్థులకు విద్య అందించటం కోసం నెలకు రూ. 5 వేలు వేతనం చెల్లిస్తానని హామి ఇచ్చి పాఠశాల ముగింపు రోజున విద్యా వాలంటీర్‌గా పనిచేస్తున్న సుజాతకు పది నెలల వేతనం రూ. 50 వేలను ఉపాధ్యాయుల సమక్షంలోనే అందజేశారు. మారుమూల గ్రామమైన కుర్నవల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు గుర్తింపు ఉందని, ఇంఛార్జి ప్రధానోపాధ్యాయుడితో పాటు తోటి ఉపాధ్యాయులు కష్టపడి ఉత్తమ ఫలితాలు రావడం కోసం చేస్తున్న కృషిలో భాగంగా చైర్మన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు



వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ పేద విద్యార్థులే హాజరవుతారని, వారు కష్టపడి చదివి అటు తల్లిదండ్రులకు, ఇటు విద్య నేర్పిన గురువులకు గుర్తింపు తీసుకువచ్చే విధంగా కష్టపడి చదవాలని కోరారు. ఈ సందర్భంగా తమ వాలంటీర్‌కు రూ. 50 వేలు



అందజేయటంతో విద్యార్థినీ విద్యార్థులు చైర్మన్‌ను శాలువాతో సత్కరించి, అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంబాబు, ఉమ, లత, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి





నేలకొండపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:

తడిసిన ధాన్యంను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని తక్షణమే కాటాలు వేసి మిల్లులకు తరలించాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి డిమాండ్ చేసారు. సోమవారం నేలకొండపల్లి మండలంల లోని వివిద గ్రామాలలో తడిసిన వరి ధాన్యం, మక్కలనుచ మామిడి తోటలను నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి ఆధ్వర్యంలో మండల సిపిఎం నాయకుల బృందం పరిశీలించింది. అనంతరం స్దానిక మండల తహసీల్దార్ దార ప్రసాదుకు వారు వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా కేవి రామిరెడ్డి మాట్లాడుతూ అకాల వర్షం వలన ఆరబోసిన ధాన్యం, బస్తాలలోకి ఎత్తిన ధాన్యం తడిసి మొక్కలు వచ్చే పరిస్దితి ఉందని, వెంటనే తడిసిన ధాన్యంను ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. అలాగే, ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వార మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కల్లాలలో ఉన్న మక్కలను కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. అకాల వర్షం, వడగళ్ళ వానల వలన తడిసిన వరి ధాన్యం, మక్కలుతో పాటు తీవ్ర గాలులకు తోటలలో రాలిపోయిన మామిడి కాయల పంట నష్టం వివరాలను ప్రభుత్వం సమగ్రంగా అంచనా వేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా, మండల నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, మారుతి కొండలరావు, సిరికొండనాగేశ్వరరావు, సామాల మల్లిఖార్జున్, బెల్లం లక్ష్మీ, రైతులు పాల్గొన్నారు.

# పేదలకు ఉచిత వైద్యం కోసం ప్రభుత్వం ఎంతో కృషి

**- ఉస్మానియా ఆస్పత్రి ఆర్ఎంవో డాక్టర్ రఫి**

ఇల్లెందు, ప్రభాతవార్త :

పేదలకు రాష్ట్రంలో పూర్తి స్థాయిలో ఉచిత వైద్యం అందించడంలో ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని ఉస్మానియా ఆస్పత్రి ఆర్ఎంవో డాక్టర్ రఫీ తెలిపారు. హైదరాబాద్ నుంచి కొత్తగూడెం వెళుతూ తన చిరకాల మిత్రుడు ఇల్లెందు మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్ ఇంటికి సోమవారం వెళ్లారు. చిరకాల మిత్రుడు రాకతో మడత వెంకట్‌గౌడ్ తన ఇంట్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్ఎంవో డాక్టర్ రఫీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదవారి ఆరోగ్య భద్రత పట్ల ప్రత్యేక దృష్టి సారించి గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా కేంద్రాల్లో ప్రతి విభాగాలలో ప్రత్యేక నిపుణులను నియమించి ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగే స్థాయి వైద్యసేవలను విస్తృత పరిచిందన్నారు. వైద్య శాఖా మంత్రి హరిష్‌రావు ప్రతీ వైద్యశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఉస్మానియా ఆస్పత్రికి అనేక సదుపాయాలు అందుబాటులో వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఎంతో చెప్పొచ్చని తెలిపారు. ప్రతి నీయోజకవర్గ కేంద్రంలో రూ.కోట్లతో వైద్యశాలల అభివృద్ధి చేయడమే కాకుండా డయాలసిస్ వైద్య సౌకర్యం అందుబాటులోకి వచ్చాయన్నారు. 24 గంటల వైద్య సేవలు అందించి ప్రజలకు నిత్యం వైద్యసేవలు అందస్తుందని తెలిపారు. రాష్ట్ర రాజధానిలో ప్రవేటు కార్పోరేషన్ వైద్యశాలకు ధీటుగా ప్రభుత్వ వైద్యం అందుబాటులోకి తెచ్చారని వివరించారు. తన సొంత గ్రామం నెక్కొండ నుంచి సొంత పనిపై కొత్తగూడెం వెలుతూ మార్గమధ్యలో తన చిరకాల మిత్రుడు నెక్కొండ వాసి ఇల్లెందు మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్ కుటుంబం ఉన్న విషయం తెలుసుకొని కలిసేందుకు వచ్చానన్నారు. మడత చిన్ననాటి మిత్రుడు రాకతో ఎంతో ఆనందంగా ఉందని మడత వెంకట్‌గౌడ్ అన్నారు. కొద్దిసేపు వారి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. అనంతరం మడత ఏర్పాటు చేసిన అల్పాహారం స్వీకరించారు. తన ఇంటికి చిరకాల మిత్రుడు రావడంతో ఆనందంతో డాక్టర్ రఫీని మడత వెంకట్‌గౌడ్ మర్యాధపూర్వకంగా శాలువాతో సత్కరించారు.



# బోరు వేస్తే వారికి భోగమే..!

***- పొలాల బోరుకు దళారులదే రాజ్యం- బోరు వేస్తే రూ.50 వేలు ఇవ్వాల్సిందేనని హుకుం***

ఇల్లెందు, ప్రభాతవార్త :

వ్యవసాయ బోరు వేస్తే దళారులకు భోగం ఏర్పడుతుంది. ఎక్కడ బోరు వేసినా తమకు రూ.50 వేలు చెల్లించాల్సిందేనని కొందరు దళారులు హుకుం జారీ చేసినట్లు తెలిసింది. ఈ వ్యవహారం నియోజకవర్గంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఓ మండలంలో జరుగుతుందని సమాచారం. రైతులు ఆరుగాలం కష్టపడి పంటలు పండించుకునేందుకు పైసాపైసా కూడేసి మరింత దిగుబడి కోసం పొలంలో బోరు వేసుకుందామంటే మధ్య దళారులతో అష్టకష్టాలు పడాల్సి వస్తుందని తెలిసింది. ఒకరు కాదు ఇద్దరు కాదు నలుగురు వ్యక్తులు కూడి బోర్లు వేసే వ్యక్తుల్ని ఒక బోరు వేస్తే రూ.50 వేలు తమకు చెల్లిస్తే అంతా ఓకే అవుతుందని భరోసా ఇస్తున్నట్లు తెలుస్తుంది. ఆ మండలంలో ఇప్పటికే వ్యవసాయ బోర్లు వేసే వ్యవహారంలో అర్థరాత్రి పొలాలకు వెళ్లి అభ్యంతరం తెలిపి అబాసు పాలైయ్యారని వినికిడి. అయినా తీరు మార్చుకోకుండా ఒకరిద్దరి ప్రోత్సాహంతో ఒకాయన తానే రాజు.. తానే మంత్రి అన్న చందాన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రింగై పంపకాలు చేసుకుంటున్నట్లు వినికిడి. ఒకరు వెళ్లి వసూలు చేస్తే మరో ముగ్గురు పంపకాలు చేసుకుంటారని తెలుస్తుంది. దీనితో బోరు వేస్తే రైతుకు అడుగుకు అయ్యే రేటుకు మరో రూ.50 వేలు చెల్లించాల్సి వస్తుందన్న కొందరు రైతులు లభోదిబో అంటున్నారు. ఏటా ఆ నలుగురు మాముళ్లు వసూలు చేసుకుంటూనే మళ్లీ కొత్త తతంగానికి తెరలేపినట్లు వినికిడి. వారు చేసే వృత్తుల్ని మరిచి అక్రమ మార్గానికి తెరలేపి మరింత పెద్ద వారం అవ్వాలని చూస్తున్నట్లు తెలుస్తుంది. ఆ మండలంలో పోడు భూముల్లో బోర్లు వేస్తే వారికి పంట పండినట్లే అంటుంటారు. వారు చేసే వృత్తుల్లోని యాజమాన్యాలు ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అక్రమార్కులకు చెక్ పెడితే రైతులకు గోస నుంచి విముక్తి లభిస్తుందని అంటూ వ్యాఖ్యానిస్తున్నారు.

## మధు విద్యాలయంలో వార్షిక బహుమతి ప్రధానోత్సవం

వైరా, ఏప్రిల్24,ప్రభాతవార్త:

స్థానిక మధు విద్యాలయంలో వార్షిక బహుమతి ప్రధానోత్స వం కార్యక్రమం నిర్వహించారు. విద్యార్ధులు ఆటలు, పాటలు, కృత్తికా కార్యక్రమంలో విద్య ప్రగతిలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి మండల తహశీల్దార్ అరుణకుమారి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ విద్యార్ధుల ప్రతిభను పాఠశాల గొప్పతనాన్ని గురించి కొనియా డారు. మధు విద్యాలయం సం స్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు మాట్లాడుతూ సాధించిన ప్రగతిని ఆశయాలను వివరించారుు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రంజిత్, మల్లెంపాటి ప్రసాద్, నర్మదా, వెంకటరమణ, రాంబాబు, రాజేంద్రప్రసాద్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.







## ఉత్తమ కవి చిలకబత్తినకు అవార్డు



నేలకొండపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:

ఇటీవల గుంటూరు జిల్లా లోని తెనాలి పట్టణం నందు గల ఎన్‌జివో ఫంక్షన్ హల్ నందు జరిగిన జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో అనాసాగరం గ్రామ మాజీ సర్పంచ్, కవి, రజయిత చిలకబత్తిన వీరబాబుకు ఉత్తమ కవిగా ఎంపికైనారు. ఈ సందర్భంగా ఉత్తమ కవి చిలకబత్తిన వీరబాబుకు అంతర్జాతీయ అవార్డు గ్రహీత గజల్ శ్రీనివాస్ చేతుల మీదుగా సన్మానం చేసి అవార్డుతో పాటు ప్రశంసాపత్రంను అందచేసారు. ఈ కార్యక్రమంలో తెనాలి శాసనసభ్యుడు అన్నాబత్తుల శివకుమార్, జడ్జి రామచం ద్రుడు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మందపాటి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



కామేపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:

ముచ్చర్ల గ్రామ పంచాయితీ కార్యాలయంలో జాతీయ పంచాయితీరాజ్ దినోత్స వంను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఎంపిడివో షేక్ సిలార్ సాహెబ్,ఎంపివో జివిఎస్ సూచనల మేరకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.సమావేశంలో ప్రధాని సందేశంను వినిపించారు.అనంతరం సర్పంచ్ లూసీ మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అన్నారు.గ్రామస్వరాజ్యంతోనే దేశ సౌభాగ్యం అన్నారు.పంచాయితీ రాజ్ ఉద్యమ స్ఫూర్తిని గ్రామగ్రామన నిలపాలన్నారు.ఈ సమావేశంలో గ్రామ ప్రజలు, పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సార్...రెగ్యులర్ చేసి ఆదుకోండి...



కామేపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:

వన్ నోటిఫికేషన్ వన్ టైమ్ రెగ్యులరేషన్ అనే ప్రాతిపదికన ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులను తెలంగాణ ప్రభుత్వం సత్వరమే రెగ్యులర్ చేయాలని కామేపల్లి మండల పరిధిలోని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు సోమవారం కోరారు. మండల కమిటీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి పోస్ట్ కార్డు ద్వారా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు గుగులోత్ నెహ్రు,ఉపాధ్యక్షులు బానోత్ రవికుమార్,జనరల్ సెక్రటరీ పెంద్ర అనిల్‌కుమార్,జాయింట్ సెక్రటరీ ధరావత్ చరణ్,కోశాధికారి లకావత్ మోహన్‌బాబు,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్.రాజేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు హట్కర్ పార్వతి,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కె.కోటేశ్వరావు,గౌరవ సలహాదారుమల్లాది భాస్కర్ పాల్గొన్నారు.

# పోడు భూములకు హక్కులు పత్రాలు ఇవ్వండి

**-50 ఏళ్ళుగా నివాసం ఉంటున్న ఆదివాసీలకు కులధృవీకరణ పత్రాలు మంజూరు చేయండి**

**-రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వలన తీవ్రంగా నష్టపోతున్న ఆదివాసీలు**

**-ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, 50 ఏళ్ళుగా నివాసం ఉంటున్న ఆదివాసీలకు కులధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు డిమాండ్ చేశారు. ఈ మేరకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీజేపీ నాయకులతో కలిసి ఐటిడిఏ వద్దకు కాలినడకన వెళ్ళి ఐటిడిఏలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ సోయం బాబురావు మాట్లాడుతూ .. భద్రాచలం నియోజకవర్గం చర్ల మండల పరిధిలోని చెన్నాపురం గ్రామానికి చెందిన ఆదివాసీలు ఛత్తీస్‌ఘడ్ నుండి వలస వచ్చి ఇక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని 50 ఏళ్ళుగా జీవనం కొనసాగిస్తున్నారని, భారత రాజ్యాంగ బద్దంగా గుర్తించిన తెలంగాణ రాష్ట్రంలోని 5వ షెడ్యూల్ భూ భాగం అయిన చర్ల మండలానికి వచ్చి జీవనం కొనసాగిస్తున్నారని, భారత రాజ్యాంగం ప్రకారం, ఐక్య రాజ్యసమితి ఆదివాసీల హక్కుల ప్రకటన నివేదిక ప్రకారం ఈ దేశ నిజమైన మూలవాసులు ఆదివాసీలు అని అన్నారు. ఏ రాష్ట్రంలో అయినా ఆదివాసీలు ఆదివాసీగానే చట్టబద్ధంగా గుర్తించబడతారని, ఐక్యరాజ్యసమితి ఈ దేశ ఆదివాసీల కోసం మానవహక్కుల ప్రకటనలో 1 నుండి 46 అధికరణలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని, అంతర్జాతీయ న్యాయ సూత్రాల ప్రకారం చూసినా ఈ దేశ రాజ్యాంగం ప్రకారం చూసినా చర్ల మండలానికి చెందిన 18 గ్రామాలకు చెందిన సుమారు 4వేల మంది ఆదివాసీ ప్రభుత్వ నిర్లయం వల్ల నష్టపోతున్నారని, వీరు 50 ఏళ్ళ నుండి కుల ధృవీకరణ పత్రాలు పొందుతున్నారని, ఈ 18 గ్రామాలు ఎస్టీ సబ్ ప్లాన్ గ్రామాలుగా గుర్తించబడ్డాయని, 50 ఏళ్ళుగా ప్రజా స్వామ్యం విధానంలో ఎన్నికల్లో పాల్గొని ఓట్లు వేస్తున్నారని, ఆధార్, రేషన్‌కార్డ్స్ అన్ని కలిగి ఉన్నారని, రాజ్యాంగ బద్ధంగా అన్ని అర్హతలు హక్కులు కలిగి ఉన్న ఆదివాసీల కుల ధృవీకరణ పత్రాలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక కులాలు ఇతర రాష్ట్రాల నుండి వివిధ రాష్ట్రాలకు వలస వెళ్ళి వారి మాతృ రాష్ట్రంలో పొందిన కుల ధృవీకరణ పత్రాలనే వలస రాష్ట్రంలో పొందుతున్నారని, వీరు ఆదివాసీలు కాదు అనడానికి ప్రభుత్వం రాజ్యాంగ బద్ధం అయిన కమిషన్ వేయలేదని, వీరు గిరిజనేతరులు అని చెపుతున్నప్పటికి గిరిజనేతర కులాల్లో ఏ కులానికి చెందిన వారో ప్రభుత్వం నిర్ణయించలేదని అన్నారు. కాబట్టి ప్రభుత్వం అర్ధంతరంగా నిలుపుదల చేసిన ఎస్టీ కులధృవీకరణ పత్రాల కారణంగా ఆదివాసీలు విద్యాపరంగా, ఉద్యోగాల పరంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నదని, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబాటు తనానికి గురి అయ్యే అవకాశం ఉన్నది, ఆదివాసీలకు రాజ్యాంగ బద్ధంగా సంక్రమించిన హక్కులు, ప్రాథమిక హక్కుల ఉల్లంఘన, అంతర్జాతీయ న్యాయ సూత్రాల పరంగా ఆదివాసీలు వివక్షతకు గురి అవుతున్నందున 18 గ్రామాల ఆదివాసీలకు న్యాయం అని కోరుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా మాజీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీష్ కుమార్, భద్రాచలం అసెంబ్లీ కన్వీనర్ గొలకోటి త్రినాథరావు, భద్రాచలం అసెంబ్లీ పాలక్ యాప సీతయ్య, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, స్థానిక మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు ముక్కెర కోటేశ్వరి, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు తెల్లం శేఖర్, చర్ల మండల అధ్యక్షుడు నక్క కన్నయ్య, వెంకటాపురం మండల అధ్యక్షుడు అట్లూరి రఘు రాం, ఎంపీటీసీ లక్ష్మీ, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, భద్రాచలం మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, త్రిబుల్ ఎక్స్ చక్రవర్తి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పీసీ కేశవ్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ములిశెట్టి నిఖిల్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, యువమోర్చా మండల అధ్యక్షులు అన్నం హరీష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గొర్రె ముచ్చి జయరాజ్, మండల ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్, చంగల్‌ప్రసాద్, మండల కోశాధికారి వనమా వెంకన్న, సమీరా, ఏబీవీపీ మండల కార్యదర్శి అన్నం లక్ష్మణ్, ఓ.సాయి, శేఖర్, సీనియర్ నాయకులు హేమసుందర్, గిరిజన సంఘాల నాయకులు చందు, వివిధ గ్రామాల నుండి వచ్చిన ఆదివాసీలు పాల్గొన్నారు.

## నేడు ఆత్మారాముని కల్యాణం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం గ్రామం లో వెలసి ఉన్న శ్రీఆత్మారామచంద్రస్వామి వారి కళ్యాణం మంగళ వారం జరగనుంది. దుమ్ము గూడెం గ్రామంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆత్మా రామచంద్రస్వామి వారి కళ్యాణం శోభ కృతనామ సంవత్సర వైశాఖ శుద్ధ పంచమి మంగళవారం ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు అభిజిత్ లఘ్నమందు దేవస్థానం ప్రాంగణంలో వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు నడుమ నిర్వహిస్తున్నట్లు ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు హాజరుకావాలని దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు తెలిపారు. మంగళవారం జరగనున్న ఆత్మారాముని కళ్యాణం సందర్భంగా సోమవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు కళ్యాణానికి అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించారు.

## రామయ్య సేవలో అదిలాబాద్ ఎంపీ సోయంబాబురావు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని అదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు సోమవారం దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బాబురావు అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జీసీసీ ద్వారా సేకరించే అటవీ ఫలాలకు దళారుల ప్రమేయం లేకుండా చూడాలి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఆదివాసీ గిరిజనుల నుండి జీసీసీ ద్వారా సేకరించే అటవీ ఫల సహాయాలు మధ్య దళారుల ప్రమేయం లేకుండా సేకరించి గిరిజనుల కుటుంబాలకు ఆర్థిక స్వాలంబన దిశగా అభివృద్ధి చెందేలా జీసీసీ అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ జీసీసీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్లో జీసీసీ అధికారులతో జీసీసీ ద్వారా ఆదివాసీ గిరిజన గ్రామంలో సేకరించిన అటవీ ఫలసహాయాలు, పెట్రోల్ పంపులు నిర్వహణ, ఇతర అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీసీసీ ఆధ్వర్యంలో నడుపబడుతున్న పెట్రోల్ పంపులు స్థానిక గిరిజన యువతకు ఉపాధి కల్పించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని, పెట్రోల్ పంపులు నిర్వహణ నష్టాలలో కాకుండా లాభాలు వచ్చేలా సంబంధిత సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతిరోజు 24 గంటలు పెట్రోలు పంపులు నడిపి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని, పెట్రోల్ పంపులు నిర్వహణలో గోల్మాల్ అయిన నిధుల వివరాలు చాలావరకు సర్దుబాటు అయినాయని, మిగతా వాటిని కూడా వారంలోపు సర్దుబాటు కావాలని, దానికి సంబంధించిన ప్రతిపాదనలు నాలుగు రోజులలో తనకు సమర్పించాలని అన్నారు. మారుమూల ప్రాంతాలలో నివసించే ఆదివాసీ గిరిజనుల కోసమే జీసీసీని ఏర్పాటు చేయడం జరిగిందని, వారు సేకరించిన ఫలసాయాలు జీసీసీకి అందేలా సంబంధిత అధికారులు గిరిజనులకు అవగాహన కల్పించి, వారు ఆర్థిక అభివృద్ధి చెందేలా చూడాలని, మధ్య దళారులను దరిచేరకుండా చూసే బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని, ఇకముందు ఎటువంటి పొరపాట్లు జరిగిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం జీసీసీ విజయ్‌కుమార్, దమ్మపేట, పాల్వంచ, భద్రాచలం, మణుగూరు, ఇల్లందు మేనేజర్లు నరసయ్య, లక్ష్మోజీ, దావీద్, వీరభద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.



గంజాయి మొక్కను తొలగించిన పోలీసు సిబ్బంది

## మున్సిపాలిటీ పరిధిలో గంజాయి మొక్క

**కొత్తగూడెం, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:**

పట్టణంలో ఫ్లాట్‌ఫామ్ సుందరీకరణలో భాగంగా గంజాయి మొక్కను పెంచుతున్నారు. అసలు ఆ మొక్క ఎలా వచ్చిందో ఏమో తెలియదు కానీ అన్ని మొక్కలతో కలిసి ఏపుగా పెరుగుతోంది. ఎవరైనా నాటారా లేదా ఎలా వచ్చిందో తెలియదు కానీ మొత్తానికి దర్జాగా గంజాయి మొక్క పెరుగుతోంది. అసలు ఆ మొక్క గంజాయి మొక్క అని కూడా తెలిసో తెలియదు కానీ ప్రతీ రోజు నీళ్లు పోసి దాన్ని పెంచుతున్నారు. కొత్తగూడెం సింగరేణి స్టేడియం పక్కన ఉన్న ఫ్లాట్‌ఫామ్ ఫుట్‌పాత్‌పై గంజాయి మొక్కను ఓ జర్నలిస్టు గుర్తించారు. ఈ విషయాన్ని వన్‌టౌన్ పోలీసులకు తెలపడంతో వారు వెంటనే అక్కడికి చేరుకొని మొక్కను పరిశీలించారు. వెంటనే ఆ మొక్కను తొలగించారు. అయితే ఇలా పట్టణం మొత్తంలో ఇంకెక్కడైనా ఉన్నాయా లేదా అని పరిశీలన చేస్తున్నట్లు తెలుస్తోంది.

## సిబ్బంది బయోమెట్రిక్ హాజరులో ఇన్, అవుట్ తప్పనిసరిగా వేయాలి

**- కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

**కొత్తగూడెం, ఏప్రిల్ 24 - ప్రభాతవార్త:**

ఐడీవోసీ కార్యాలయంలోని అన్ని శాఖల సిబ్బంది బయోమెట్రిక్ హాజరులో ఇన్, అవుట్ తప్పనిసరిగా వేయాలని కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో బయోమెట్రిక్ హాజరు, ఆరోగ్య మహిళ, కంటి వెలుగు, దళితబంధు, రెండో విడత గొర్రెల పంపిణీ, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో రీడింగ్ రూములు ఏర్పాటు తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులతో ఆయనర సమీక్షించారు. అన్ని శాఖల అధికారులు వారి సిబ్బంది సమయపాలన పాటించేలా చూడాలని, ప్రతీ సోమవారం బయోమెట్రిక్ హాజరుపై సమీక్షించడం జరుగుతుందని, తదుపరి బయోమెట్రిక్ హాజరు ప్రకారం వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. సిబ్బంది తప్పనిసరిగా ఇన్, అవుట్ బయోమెట్రిక్ వేయాలని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో రీడింగ్ రూములు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఎంపీడీవోలను ఆదేశించారు. రెండో విడత గొర్రెల పంపిణీకి ఎంపిక చేసిన లబ్దిదారుల వాటా చెల్లించే విధంగా చూడాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 21



దళితబంధు యూనిట్లకు నిధులు మంజూరు చేయాలని చెప్పారు. మున్సిపాలిటీల్లో నిర్మించిన వైకుంఠ ధామాలకు, రామవరంలో నిర్వహించాల్సిన బయో మైనింగ్‌కు విద్యుత్ సౌకర్యం కలినపంచాలని విద్యుత్‌శాఖ అధికారులకు సూచించారు. కంటివెలుగు కార్యక్రమంలో ఇప్పటి వరకు 3,38,281 మందికి కంటి పరీక్షలు నిర్వహించారని, రీడింగ్ కంటి అద్దాలు అవసరమైన 75,588 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశామని, ప్రిస్క్రిప్షన్ కంటి అద్దాలు అవసరమైన వారికి 14 వేల కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. 4 వేల కంటి అద్దాలు పంపిణీకి సిద్దంగా ఉన్నాయని, 314గ్రామ పంచాయతీలు, 96 వార్డుల్లో కంటి వెలుగు క్యాంపులు పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.